**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 185 | బుధవారం, ఫిబ్రవరి 5, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి

**అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి**

**ఎస్సీలను కమిషన్ మూడు వర్గాలుగా విభజించిందన్న ముఖ్యమంత్రి**

**15 శాతం రిజర్వేషన్‌ను సిఫార్సు చేసిందని వెల్లడి**

తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. కుల సర్వేను మొత్తం నాలుగు భాగాలుగా విభజించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాలుగా ఉన్న బీసీల మొత్తం జనాభా రాష్ట్రంలో 56.33 శాతంగా ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఓసీలను 20 శాతానికి పైగా చూపించిందని, ప్రస్తుత కుల సర్వే ప్రకారం

(మిగతా 2వ పేజీలో)





## ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దాం: మంత్రి నారా లోకేశ్

**ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్**

**ఢిల్లీలో లోకేశ్ ను కలిసిన కేంద్ర మంత్రులు రామ్మోహన్, పెమ్మసాని, శ్రీనివాసవర్మ**

**సమష్టి కృషితోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్న లోకేశ్**

**కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగామని వెల్లడి**

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు మంత్రి లోకేశ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం,

(మిగతా 2వ పేజీలో)

## ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సానుకూలం: కేటీఆర్

**వర్గీకరణకు మద్దతుగా**

**అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్న కేటీఆర్**

**2001 నుంచి తమ పార్టీ**

**ఎస్సీ వర్గీకరణపై స్పష్టతతోనే ఉందని వెల్లడి**

**బీసీల విషయంలో ప్రభుత్వం**

**వైఖరిని నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్**



ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ సానుకూలంగా ఉందని, ప్రభుత్వం నిర్ణయాన్ని తాము సమర్థిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అంశంపై ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వర్గీకరణకు మద్దతు తెలుపుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని ఆయన వెల్లడించారు. 2001 సంవత్సరం నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరితోనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరొక అస్తిత్వ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మంద కృష్ణ మాదిగను గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్, టీఎమ్మార్పీఎస్, ఇతర సంఘాలకు కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉన్నారని

(మిగతా 2వ పేజీలో)



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు**

**మొత్తం 70 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్.. 8న ఓట్ల లెక్కింపు**



## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు

**వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి**

**వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని కోరిన ఎమ్మెల్యేలు**



## రాహుల్ గాంధీపై ప్రివిలేజ్‌మోషన్

**స్పీకర్‌కు బీజేపీ ఎంపీ లేఖ**

న్యూఢిల్లీ:ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే లోక్‌సభలో సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు.వాస్తవాలను వక్రీకరించిన భారత్ పరువు పోయేలా మాట్లాడినందుకుగాను రాహుల్‌గాంధీపై సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రక్రియ ప్రారంభించాలని స్పీకర్‌ను కోరారు. ఈ మేరకు దూబే స్పీకర్‌కు ఒక లేఖ రాశారు. మేక్ ఇన్ ఇండియా ఫెయిలనందుకే చైనా భారత్‌ను ఆక్రమించిందని రాహుల్ అవాస్తవాలు మాట్లాడారని స్పీకర్‌కు రాసిన లేఖలో దూబే పేర్కొన్నారు.పార్లమెంట్ వేదికగా దేశం పరువు తీసేలా రాహుల్ మాట్లాడరని ఆరోపించారు. రాహుల్ తన వ్యాఖ్యలకు ఆధారాలు చూపించలేదని, కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదని దూబే గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో సోమవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై రాహుల్‌గాంధీ మాట్లాడారు. చైనా భారత్‌లో కొంత భాగాన్ని ఆక్రమించిందన్నారు. ఇంతేగాక విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ అమెరికా పర్యటనపైనా రాహుల్ విమర్శలు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తీరుపైనా రాహుల్ మాట్లాడారు. రాహుల్ ప్రసంగంలోని ఈ అంశాలన్నీ వివాదాస్పదమయ్యాయి.

# ఎస్సీల వర్గీకరణకు త్వరలో చట్టం

## దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం.. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: 'తెలంగాణ చరిత్రలో ఫిబ్రవరి 4కు అత్యంత ప్రాధాన్యం ఉంది. దశాబ్దాల నాటి ఎస్సీ వర్గీకరణకు వీలుగా తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర మంత్రిమండలి 2024 ఫిబ్రవరి 4న ఆమోదం తెలిపింది. వర్గీకరణ నివేదికను 2025 ఫిబ్రవరి 4న మంత్రిమండలి ఆమోదించింది. దశాబ్దాలుగా నలుగుతున్న జఠిల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది ఈ రోజే. అందువల్ల ఈ రోజును సామాజిక న్యాయ దినోత్సవంగా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఎస్సీల వర్గీకరణ నివేదికపై మంగళవారం శాసనసభలో జరిగిన చర్చకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ అమలుకు త్వరలోనే చట్టం తేవటం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా చూస్తామని చెప్పారు. ఎస్సీల రిజర్వేషన్లలో క్రీమీలేయర్ విధానాన్ని తిరస్కరించటం ద్వారా భవిష్యత్తులో సమస్య రాకుండా చేసుకున్నామన్నారు. వర్గీకరణ అమలు బాధ్యత తీసుకుంటాం: ఎస్సీ వర్గీకరణ అమలుచేసే బాధ్యతను తమ కేబినెట్ తీసుకుంటుందని రేవంత్ చెప్పారు. వర్గీకరణ నివేదికపై ప్రక టన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఉమ్మడి ఏపీలో సీఎంలుగా ఉన్న 16 మందికి, తెలంగాణ ఏర్పడ్డాక సీఎంగా ఉన్న వారికి రాని అవకాశం నాకు వచ్చింది. ఈ సంతోషం చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది..' అని పేర్కొన్నారు. గతంలో ఇదే అసెంబ్లీలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు వాయిదా తీర్మానం ఇస్తే తనను, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, సంపత్‌కుమార్‌లను సభ నుంచి బహిష్కరించారని గుర్తుచేశారు. ఇప్పుడు ఇదే అసెంబ్లీలో సభా నాయకుడిగా వర్గీకరణ అమలుకు నిర్ణయం తీసుకుంటున్నామని చెప్పారు.

### ఆ అంకెలేవీ అసెంబ్లీలో చెప్పలేదు: మంత్రి ఉత్తమ్

2014లో గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి నా ఆ అంకెలేవి అసెంబ్లీలో చెప్పలేదని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదనల మేరకు కొత్తగూడెంలో నూతన ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటు చేయ డానికి కేంద్రం 'ఫీజిబులిటీ రిపోర్ట్' కోరిందని ఆయన వెల్లడించారు. వైఎస్ హయాంలోనూ తీర్మానం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి మధ్యలో అడ్డంకులు ఎదురైనా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో దీనిపై రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసి పంపించారని గుర్తుచేశారు. ఎస్సీలను చాలా రాజకీయ పార్టీలు ఓటుబ్యాంక్ గానే చూశాయని, సమాజంపై ఆయావర్గాలు విశ్వాసం కోల్పోకుండా చేసే అవకాశం తమకు దక్కిందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ జరిగేందుకు తన వంతు సాయం అందిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. చర్చలో పాల్గొన్న సభ్యులకు, వర్గీకరణపై ఏర్పడ్డ మంత్రివర్గ ఉపసంఘానికి, ఆ నివేదికను ఆమోదించిన మంత్రివర్గానికి, నివేదిక కోసం కష్టపడిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చరిత్రాత్మక ఘట్టం!

## ఒకేరోజు కులగణన, ఎస్సీల వర్గీకరణపై 'నివేదిక'లకు కేబినెట్, అసెంబ్లీ ఆమోదం
## ఎస్సీలకు క్రీమీలేయర్ సిఫార్సుకు మాత్రం కేబినెట్ తిరస్కరణ
## ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా పాటిద్దామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
## ఈ రోజు తన రాజకీయ జీవితంలో మర్చిపోలేనిదని వెల్లడి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండు కీలక సామాజిక ప్రక్రియలు మంగళవారం ఒకేరోజు పూర్తయ్యాయి. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే నివేదికతో పాటు ఎస్సీల వర్గీకరణ అంశంలో జస్టిస్ షమీమ్ అక్తర్ కమిటీ ఇచ్చిన నివేదికను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఆ తర్వాత ప్రభుత్వం ప్రవేశపెట్టిన.. కుల సర్వే నివేదికలోని వివరాలతో కూడిన ప్రకటనను, ఏకసభ్య కమిషన్ నివేదికను అసెంబ్లీ ఆమోదించింది. మంత్రివర్గం, ఆ తర్వాత అసెంబ్లీలో ఈ రెండు అంశాలపై కూలంకషంగా చర్చ జరిగింది. తొలుత దాదాపు రెండున్నర గంటల పాటు అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన కేబినెట్ భేటీలో రెండు నివేదికలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అనంతరం అసెంబ్లీలో రెండు అంశాలపై వేర్వేరుగా దాదాపు ఎనిమిది గంటలకు పైగా చర్చ జరిగింది. కులగణన సర్వేపై సీఎం రేవంత్ అధికారికంగా ప్రకటన చేశారు. సభ చివరలో ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే)గా పాటిద్దామని పిలుపునిచ్చారు. ఈ రోజు తన రాజకీయ చరిత్రలో మర్చిపోలేనిదన్నారు.



### కులగణనపై వాదోపవాదాలు

సీఎం కులగణన ప్రకటన ప్రవేశపెట్టిన తర్వాత బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆ తర్వాత ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఐ సభ్యులు చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. గతంలో నిర్వహించిన సమగ్ర కుల సర్వే (ఎస్‌కేఎస్)లోని గణాంకాలు, ప్రస్తుత సర్వే నివేదికలోని గణాంకాలపై వాగ్వాదం జరిగింది. అనంతరం కులగణన నివేదికను ఆమోదించిన అసెంబ్లీ.. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే చేపట్టనున్న జనగణనలో కులగణనను కూడా భాగం చేయాలని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ఎస్సీల వర్గీకరణ నివేదికపై ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. ఎస్సీలను మూడు కేటగిరీలుగా విభజించి 1, 9, 5 శాతం చొప్పున మొత్తం 15 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయించామని చెప్పారు. అయితే ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో క్రీమీలేయర్ పాటించాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసినప్పటికీ, ఆ ప్రతిపాదనను మంత్రిమండలి తిరస్కరించిందని చెప్పారు. అనంతరం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ అంశంపై మాట్లాడారు. చివర్లో ముఖ్యమంత్రి మరోసారి ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేశారు. అనంతరం ఈ నివేదికను అసెంబ్లీ ఆమోదిస్తున్నట్టు ప్రకటించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సభను నిరవధికంగా వాయిదా వేశారు. మరోవైపు శాసనమండలిలోనూ ఈ రెండు నివేదికలకు ఆమోదం లభించింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. ప్రభుత్వం తరఫున రెండు నివేదికలపై ప్రకటనలు చేశారు. దీనిపై చర్చలో పాల్గొనకుండా బీఆర్ఎస్ వాకౌట్ చేయగా, ఇతర సభ్యులు చర్చించి ఆమోదించారు. నా కోసం ఏదైనా పేజీ రాసుకోవాల్సి వస్తే అది ఫిబ్రవరి 4 గురించే.. అసెంబ్లీలో బీసీల కులగణనపై చర్చ సందర్భంగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు తన రాజకీయ చరిత్రలో చాలా కీలకమని, తన కోసం ఏదైనా పేజీ రాసుకోవాల్సి వస్తే ఫిబ్రవరి 4 గురించే రాయాల్సి ఉంటుందని చెప్పారు. నివేదిక మొత్తాన్ని సభ ముందు ఉంచాలనే ప్రతిపక్షాల డిమాండ్‌ను తోసిపుచ్చిన ముఖ్యమంత్రి.. మంచి కోరి తాము చేస్తున్న ప్రయత్నానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా దీనికి చట్టబద్ధత కల్పించాల్సి ఉందన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం దశాబ్దాలుగా జరిగిన పోరాటంలో అమరులైన వారికి సీఎం నివాళులర్పించారు. వారి పోరాటం వృధా కాకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. భవిష్యత్తులో జనగణన చేపట్టినప్పుడు అందులో కులగణన చేపట్టాలే కేంద్రంపై ఒత్తిడి తెద్దామని చెప్పారు. రాష్ట్రంలోని రెండు ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన సున్నిత అంశాలను అత్యంత సాహసోపేతంగా పరిష్కరించగలిగామని కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ వ్యాఖ్యానించినట్టు తెలిసింది. అటు బీసీలు, ఇటు ఎస్సీలకు సంబంధించిన విషయంలో ప్రతిపక్షాలు అపోహలను సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని, మంచి చేయాలనుకుంటున్న తమకు చెడును ఆపాదించే విధంగా ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపుతున్నాయని చెప్పినట్టు సమాచారం. అలాంటి వాటిని అడ్డుకోకపోతే పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు. సమగ్ర కుల సర్వేకు ఎలాంటి అధికార ఆమోదం, శాస్త్రీయత లేదని, ఒక్కరోజులో అడ్డగోలుగా నిర్వహించిన ఆ సర్వే గణాంకాలను ప్రజల్లో పెట్టేందుకు బీఆర్ఎస్ శతథా ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# మస్తాన్‌సాయి పోలీస్ కస్టడీకి ఏర్పాట్లు

## లైంగిక వేధింపుల కేసులో ప్రశ్నించనున్న పోలీసులు
## నేడు కోర్టులో కస్టడీ పిటిషన్ వేసే అవకాశం
## ఫిర్యాదుదారు లావణ్యను మరోసారి విచారించిన అధికారులు

మణికొండ: అమాయక యువతులు, మహిళలను లోబరుచుకుని అఘాయిత్యాలకు పాల్పడిన మస్తాన్‌సాయిని లోతుగా ప్రశ్నించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. అతడి అకృత్యాలు నిక్షిప్తమై ఉన్న హార్డ్ డిస్క్ కోసం లావణ్య ఇంటిపై దాడిచేసిన కేసులో మస్తాన్‌సాయిని నార్సింగి పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఆ హార్డ్ డిస్క్‌లోని వీడియోలను నిశితంగా పరిశీలిస్తున్న పోలీసులు.. అతడిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఫిర్యాదుదారు లావణ్యను మంగళవారం మరోసారి స్టేషన్‌కు పిలిపించారు. ఫిర్యాదులో ఆమె పేర్కొన్న వివరాలు, వాటిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకున్నట్టు తెలిసింది. బుధవారం కోర్టులో పిటిషన్ వేసి మస్తాన్‌సాయిని 10 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. అంతకుముందే మస్తాన్‌సాయికి నోటీసులు జారీ చేయనున్నట్టు సమాచారం.

### వెలుగులోకి వస్తున్న ఆకృత్యాలు..

కొన్నేళ్లుగా మస్తాన్‌సాయి పబ్‌లు, వీఐపీ పార్టీలలో యువతులు, వివాహిత మహిళలను మచ్చిక చేసుకుని వారితో ఏకాంతంగా గడిపిన వీడియోలు, వాట్సాప్ చాటింగ్‌లు, ఫోన్ రికార్డింగులను హార్డ్ డిస్క్‌లో భద్రపరిచాడు. ఆ హార్డ్ డిస్క్‌ను మస్తాన్‌సాయి ఇంటినుంచి తీసుకున్న లావణ్య.. పోలీసులకు అందించారు. ఆ హార్డ్ డిస్క్ కోసమే మస్తాన్‌సాయి తన ఇంటిపై దాడిచేసి తనను చంపేందుకు ప్రయత్నించాడని ఫిర్యాదు చేశారు.




## రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి

ఓసీల జనాభా 15 శాతంగానే ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ సర్వేలో బీసీలు 51 శాతంగా ఉంటే, తమ కుల సర్వేలో అది 56 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం అటెండర్లతో కూడా సర్వే చేయించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు గోప్యంగా ఉంచిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆ సర్వేను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. గత ప్రభుత్వ సర్వేతో పోల్చితే తాము చేపట్టిన కుల సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

### ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి ప్రకటన

ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను వర్గీకరణ కమిషన్ గుర్తించిందని ఆయన తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ 1, 2, 3లుగా వర్గీకరించాలని సిఫార్సు చేసిందని, మొత్తం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్‌ను ఈ మూడు గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు. గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 9 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు. గ్రూప్-1లోని 15 ఎస్సీ ఉపకులాల జనాభా 3.288 శాతం, గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాల జనాభా 62.748 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా 33.963 శాతం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దాం: మంత్రి నారా లోకేశ్

స్టీల్ ప్లాంట్ కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని లోకేశ్ అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్ తో సహా అనేక సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని లోకేశ్ అన్నారు. కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు

### వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి
### వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని కోరిన ఎమ్మెల్యేలు

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు నోటీసులు జారీ చేశారు. లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అందాయి. అయితే, వివరణ ఇచ్చేందుకు తమకు సమయం కావాలని ఎమ్మెల్యేలు కోరారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలే యాదయ్య, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, సంజయ్ కుమార్ ఉన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. అయితే స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో హైకోర్టు, సుప్రీంకోర్టును బీఆర్ఎస్ నేతలు ఆశ్రయించారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు
### మొత్తం 70 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్.. 8న ఓట్ల లెక్కింపు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం నాడు జరగనున్నాయి. అందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ ముగిసే సమయానికి క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పిస్తారు. రేపు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్ సందడి చేయనున్నాయి. ఢిల్లీలో 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 699 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు హోరాహోరీగా సాగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సానుకూలం: కేటీఆర్

తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఉన్న నిజాయతీని గుర్తించాం కాబట్టే ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మద్దతు ఇచ్చామని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాటంలో అమరులైన కుటుంబాలను కేసీఆర్ ఆదుకున్నారని తెలిపారు. బీసీల విషయంలో ప్రభుత్వ వైఖరి సరికాదంటూ బీఆర్ఎస్ శాసనసభ నుంచి వాకౌట్ చేసింది. బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## ఢిల్లీ ఎన్నికల్లో గెలుపుపై కేజ్రీవాల్ ధీమా!



న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీకి రేపు(బుధవారం) జరుగనున్న ఎన్నికల్లో తాము కచ్చితంగా గెలుస్తామనే ధీమా వ్యక్తం చేశారు ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్. ఢిల్లీ అసెంబ్లీకి సంబంధించి 70 సీట్లకు గాను 55 సీట్లను తాము గెలుచుకుంటామన్నారు. ఒకవేళ బీజేపీ గనుక ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు ముగింపు పలకడం ఖాయమన్నారు కేజ్రీవాల్. ఈ మేరకు తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు కేజ్రీవాల్. 'నా అంచనా ప్రకారం మేము 55 సీట్లను గెలవడం ఖాయం?. ఒకవేళ మహిళల ఇంకాస్త ముందుకొచ్చి పురుషుల చేత ఓట్లను మాకు పడేలా చేస్తే మాత్రం తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి వస్తాం. ఇలా జరిగితే 60 సీట్లకు పైగానే గెలుచుకుంటాం. మీరు(ప్రజలు) కనుక కమలం గుర్తుకు ఓటేస్తే మాత్రం మీరు ఇంటికి వెళ్లేసరికే కరెంట్ పోవడం ఖాయం. దేశంలో అత్యంత చౌకగా కరెంట్‌ను అందిస్తున్నది జాతీయ రాజధాని ఢిల్లీలోనే. ఇక్కడ 200 యూనిట్ల వరకూ ఉచిత కరెంటును ఇవ్వడంతో పాటు 400 యూనిట్లకు రూ. 800 మాత్రమే వసూలు చేస్తున్నాం. అదే సమయంలో 24 గంటల విద్యుత్‌ను కూడా అందిస్తున్నాం. అందుచేత మీరు చీపురు గుర్తు ఉన్న బటన్‌ను ప్రెస్ చేయండి' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. 2015లో ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 67 సీట్లను ఆప్ గెలిస్తే. 2020లో 62 సీట్లలో విజయం సాధించింది. మీరు ఎందుకు ఆప్‌కు ఓటేయాలంటే.. మేము గత 10 ఏళ్లలో ఎంతో బాధ్యతగా పరిపాలన అందించాం. ఢిల్లీలో చాలా పనులు చేశాం. ఇక బీజేపీ అధికారంలో ఉన్న 20 రాష్ట్రాల్లో 24 గంటల విద్యుత్ అనేదే లేదు' అని కేజ్రీవాల్

# అర్హులైన బీసీ లందరికీ సబ్సిడీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ని కోరిన బిసి యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 4 జనసముద్రం న్యూస్

ఉమ్మడి కడప జిల్లాలోనికడప పట్టణమునకు విచ్చేసిన ఇంచార్జ్ మినిస్టర్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ని మర్యాద పూర్వకంగా కలిసి బీసీ సమస్యలపై, కార్పొరేషన్ సబ్సిడీ రుణాలపై అర్హులందరికీ అందేలా తగు చర్యలు తీసుకోవాలని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ కోరారుఈ సందర్భంగా డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం కోసం సబ్సిడీ లోన్స్ కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారని అయితే బ్యాంకర్స్ అర్హులైన వారికి లోన్స్ ఇచ్చేలా తగు చర్యలు తీసుకుని నూటికి 60% శాతం ఉన్న బీసీలు నేటికీ వెనకబాటు తనంలో ఉన్నారని గుర్తు చేశారు సానుకూలంగా స్పందించిన మినిస్టర్ అర్హులైన వారికి లోన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేణు, నాయకులు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు అకాల మరణం బాధాకరం : మేడవరపు రంగనాయకులు

**నివాళులు అర్పించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు**

**మట్టి ఖర్చులకు రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేత**



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 4, పల్నాడు జిల్లా సూర్య తెలుగు దినపత్రిక జర్నలిస్ట్ శివ శంకర్ అకాల మరణం బాధాకరం అని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అన్నారు. పల్నాడు జిల్లా క్రోసూరు కు చెందిన జర్నలిస్టు ఎస్.శివ శంకర్ సోమవారం తెల్లవరుజామున గుంటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఆసుపత్రికి చేరుకుని మార్చురీలో ఉన్న శివ శంకర్ మృతదేహాన్ని చూసి, బాధను వ్యక్తం చేశారు. మృతికి కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలన్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం సంఘం తరపున రూ.10 వేలు ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పిల్లల చదువుకు కూడా తమ వంతు ఆర్థిక సహకారం అందిస్తామని, అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోడపాటి సుబ్బారావు, రాజుపాలెం కోటేశ్వరరావు, మాలెంపాటి శ్రీనివాస్, గుంటూరు జిల్లా అధ్యక్షులు వాసిమళ్ల రాజేష్, కార్యదర్శి లాల్ అహ్మద్, కోశాధికారి వేరువ శివశంకర్, ఉపాధ్యక్షులు శివయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబశివరావు, కమిటీ సభ్యులు లక్ష్మణ్, బత్తుల మణికుమార్ పాల్గొన్నారు.

# ఉత్తమ తహాశీల్దార్ బి. కిరణ్ కుమార్ ను శాలువాలతో ఘనంగా సత్కరించిన దళిత ప్రజా సంఘాల నాయకులు





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 4, మాచర్ల.ఉత్తమ తహాశీల్దార్ గా పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీద ఇటీవల ప్రశంసా పత్రాన్ని అందుకున్నపల్నాడు జిల్లా మాచర్ల తహాశీల్దార్ బి. కిరణ్ కుమార్ ను మంగళవారందళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాచర్ల తహాశీల్దార్ కార్యాలయం నందు శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగాదళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఏవో గా పనిచేసి ఇటీవల కాలంలో మాచర్ల తహాశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే %శ్రీ%ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు గాను వారి సేవలను గుర్తించి ఉత్తమ తహాశీల్దార్ గా బి కిరణ్ కుమార్ ను ఎంపిక చేసి పల్నాడు జిల్లా నరసరావుపేట లోని జనవరి 26న జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ఉత్తమ తహాశీల్దార్ గా ప్రశాంత పత్రాన్ని అందుకోవటం గర్వంగా ఉందని, భవిష్యత్తులో ఇంకా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలకు మెరుగైన సేవలను అందించి మరెన్నో ప్రశంస పత్రాలు అందుకోవాలని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాచర్ల పట్టణం మాజీ అధ్యక్షుడు కందుల రవి కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి పేద ప్రజలందరికీ నిజాయితీగా పనిచేస్తున్న తహాశీల్దార్ బి. కిరణ్ కుమార్ ఉత్తమ తహాశీల్దార్ గా ప్రశంసా పత్రాన్ని అందుకోవటం ఆనందంగా ఉందని, దళిత ప్రజా సంఘాల తరపున హర్షం వ్యక్తం చేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి, కొరదల చిన్ని, దళిత నాయకులు నాగెండ్ల దశరధరామయ్య తదితరులు ఉన్నారు.

# కోడిపేగులు వ్యర్థాల నాలుగు వాహనాలను సీజ్ చేసిన నందివాడ ఎస్.ఐ కె. శ్రీనివాస్



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.ఫిబ్రవరి.04.కోడిపేగులు,గొడ్డుమాసం,పాడైపోయిన అన్నం ఇవి నందివాడ మండలంలో ఫంగస్ చెరువులకు సాగు కొరకు వినియోగించే ఎంతో ప్రమాదకరమైన వ్యర్థపదార్థాలు ఈ చేపలను మనం తింటే ఏమవుతుంది.వ్యర్థ పదార్థాలను సైతం వృధాగా కానివ్వకుండా చేపలకు మేతగా వేస్తున్నారు.ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.ఏలూరు జిల్లాలో ఇటీవలే పట్టుబడడంతో నందివాడ మండలాన్ని వాహన మార్గం దిశగా మార్చుకొని అడ్డగోలుగా వేస్ట్ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారు.నందివాడ ఎస్.ఐ కె. శ్రీనివాస్ సిబ్బంధి కోళ్ల వ్యర్థాల వాహనాలపై నిఘా పెట్టగా సోమవారం ఉదయం సమయంలో కుదరవల్లి గ్రామశివారుల్లో నాలుగు ఐసర్ వాహనాలు వ్యర్థాలు సుమారు 40 టన్నులు తరలిస్తుండగా సిబ్బందితో కలిసి వాహనాలను అదుపులోకి తీసుకున్నారు.అనంతరం సమాచారం సంబంధిత నందివాడ తహసీల్దారి గురుమూర్తి రెడ్డి,స్థానిక వీఆర్వో కి,అందించి వారి సమక్షంలో పట్టుబడిన వ్యర్థాల వాహనాలను నాశనం చేయడం, వాహన డ్రైవర్ లైసెన్సులను రద్దు చేయడం జరిగిందని వ్యర్థాలతో సాగు చేస్తున్న ఫంగస్ చేపల చెరువులను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని నందివాడ తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి, మరియు నందివాడ మండలం ఎస్.ఐ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు.



## దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి భరోసా

తాళ్లూరు ఫిబ్రవరి 04 జన సముద్రం: మండలంలో బొద్దికూరపాడు గ్రామంలో

1తారీకు నాడు అనారోగ్యంతో దర్శి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల సాయి కృష్ణ తండ్రి అయినటువంటి కొప్పుల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కైపు వెంకటకృష్ణారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇవ్వడం జరిగింది, అలాగే పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు కొప్పుల సాయికి మరియు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది అలాగే కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాము అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల నాయకులు షేక్ రసూల్, బ్రహ్మం, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు




## ప్రతి రైతన్నకు ఫార్మర్ ఐడి

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి దొనకొండ మండలంలోని రామాపురం రైతు సేవ కేంద్ర పరిధిలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి రైతు సిబ్బందితో సహకరించి పేర్లు నమోదు చేసుకోవాలని రైతులను కోరారు ఆధార్ నెంబర్ మాదిరి ప్రతి రైతుకి ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారని తెలిపారు అదేవిధంగా దొనకొండ మండలంలో పంటలుసాగు చేస్తున్న ప్రతి రైతు వివరాల ను ఫార్మర్ రిజిస్ట్రేషన్ నందు నమోదు చేసి ప్రత్యేక ఫార్మర్ ఐడి ఇస్తామని వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి దీనిద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు



## ఆంధ్ర రాష్ట్ర గౌరవ రత్న అవార్డును అందుకున్న.. షేక్ మస్తాన్ సాహెబ్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 4 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వేకోడూరు పట్టణమునందు తేజ కళ్యాణ మండపంలో, విశ్వ మానవధికార పరిషత్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ తేదీన రైల్వే కోడూరు లో జరిగిన11.వ ఫౌండేషన్ డే మరియు 9 వ అవార్డు ప్రోగ్రాంలో సంస్థ స్థాపకులు డాక్టర్ ఎం ఆర్ అన్సారి మరియు నేషనల్ యాక్టింగ్ ప్రెసిడెంట్ ఎం అన్వర్ల్ హక్ గార్ల చేతులమీదుగా రెండవసారి ఆంధ్ర రాష్ట్ర గౌరవ రత్న అవార్డును అందుకున్న ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ ఈ కార్యక్రమానికి బత్యాల చెంగల్ రాయలు మరియు మాజీ సర్పంచ్ గంగరాజు పుష్పలత టిడిపి కార్యకర్త సయ్యద్ మెహతా బేగం మరియు పెద్దలు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయడం జరిగినది...



## మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కు కేటాయించాలి : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 4, మాచర్ల.

మాచర్లలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు ఖండించారు. మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కేటాయించగా దాన్ని వివిధ ఓసి సామాజిక వర్గాల వారు అనుభవిస్తూ బీసీలను అవహేళన చేస్తున్నారు. మొత్తం బీసీలు 16 మంది కౌన్సిలర్స్ ఉండగా ఐ డబ్ల్యూ నెపంతో ఇన్చార్జ్ లమంటూ చైర్మన్ పదవిని అనుభవిస్తూ మున్సిపల్ అభివృద్ధికి వచ్చిన డబ్బులను వాకింగ్ ట్రాక్, శానిటేషన్ ఫిల్ట్ అన్ని నిధులను దుర్వినియోగం చేస్తున్న ఈ రాజకీయ నేతలకు కొమ్ము కాస్తున్న అధికారుల పై చర్యతీసుకోవాలి. మాచర్ల పట్టణ అభివృద్ధి దృష్ట్యా ప్రతి వార్డులోని బీసీల అందరిని ఏకం చేసి బీసీలకు కావలసిన వాట చైర్మన్ పదవిని ఇచ్చి బీసీలకు క్షమాపణ చెప్పకపోతే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తూ ఫిబ్రవరి 10వ తేదీన రిలే నిరాహార దీక్షను చేపడుతున్నామని పురపాలక సంఘ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థికి మానవతా ఆధ్వర్యంలో 13000 ఆర్థిక సహాయం

లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ పీబ్రవరి 4

మానవతా సేవా సంస్థ లక్కీరెడ్డిపల్లి అధ్యక్షులు డాక్టర్ యమ్ డి సఫి నాయక్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి గర్ల్స్ హైస్కూల్ లో రాష్ట్ర సెంట్రల్ కమిటీ సభ్యులు వై. ప్రసాద్ యాదవ్, చైర్మన్ ఏ ఎస్ బాల సుబ్రహ్మణ్యం, కో చైర్మన్ యన్ శివశంకరరెడ్డి, డైరెక్టర్ రాజ రెడ్డి,మానవతా సభ్యులు అహమ్మద్, నరేష్ కలిసి అప్పకొండయ్య గారిపల్లి హరిజన వాడ విద్యార్థి జానకోల్లా అఖిల డిప్లొమా హార్టికల్చర్ కలికిరి లో చదువుతున్నారు ఫీజు 13000/- లేక పోవడం తో తల్లీ తో కలిసి లక్కీరెడ్డిపల్లి మానవతా ను కలిశారు సేవాసంస్థ ఆధ్వర్యంలో 3000/- మానవతా కుటుంబ సభ్యులు ఏ. రాజారెడ్డి.. 2000ఏ. బాలసుబ్రమణ్యం 1500యన్. శివశంకర్ రెడ్డి 1500వై. ప్రసాద్ యాదవ్ 1000డాక్టర్ షఫి నాయక్ 1000ఏ.శివయ్య 1000సి. ఎర్రయ్య.. 1000ఎస్.సిద్ధారెడ్డి 1000 మొత్తం 13000/- విద్యార్థి కి ఇచ్చి ప్రతి సంవత్సర%శీ% ఫీజు మానవతా దాతల సహాకారం ఇస్తామని మానవతా సభ్యులు అఖిల కు హామీ ఇచ్చారు. మానవతా సేవా సంస్థ లక్కీరెడ్డిపల్లి లో ఇంకా పేద విద్యార్థులు ఉన్నట్లు అయితే మానవతా సేవా సంస్థ కు తెలిపితే ఆర్థిక సహాయ%శీ% అందిస్తామని మానవతా సభ్యులు తెలియ జేశారు.



## రేఖ్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కుర్రి శివారెడ్డి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 4, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రేఖ్య నాయక్ తండ్రి కేతావత్ భిక్య నాయక్ అనారోగ్యం తో బాధపడుతూ మంగళవారం స్వర్గస్తులైనారు. రేఖ్య నాయక్ కుటుంబ సభ్యుల్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి , తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రేఖ్య నాయక్ కుటుంబానికి మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారు అని చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు తోడుగా ఉండడం జరుగుతుందని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్

జనసముద్రం న్యూస్ మచిలీపట్నం ప్రతినిధి. ఫిబ్రవరి. 04.

ప్రజల సంక్షేమాభివృద్ధికి ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై సమీక్షించారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాల ప్రగతితో పాటు ప్రజలకు అవగాహన లేకుండా మరుగున పడిపోయిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు, మత్స్య, పశుసంవర్ధక, విద్య తదితర శాఖల అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన వారందరికీ అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పథకాలకు లబ్ధిదారులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యంత్రాలతో కోసిన ధాన్యాన్ని ఆరపెట్టేందుకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ధాన్యాన్ని ఆరబెట్టే యంత్రాలను (డ్రైవర్లు) సబ్సిడీతో అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వాటిని బృందం లేదా వ్యక్తిగతంగా అందించేందుకు అర్హులను గుర్తించి నివేదికను తయారు చేయాలన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) బలోపేతానికి త్వరలో సంబంధిత అధికారులు, బ్యాంకర్లతో సమావేశానికి ఏర్పాట్లు చేయాలన్నారు.జిల్లాలో తేనె పరిశ్రమ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పసుపు పువ్వులు వికసించే చోట ఎక్కువగా తేనెటీగలు సంచరిస్తాయని,



జనుము, కంది వంటి పంటలు సాగయ్యే ప్రాంతాలు వాటికి అనుకూలమని ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్కు వివరించారు.విశ్వవిద్యాలయం, కళాశాలల్లో పీహెచ్డీ, పీజీ, డిప్లొమా చదివే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల స్కాలర్షిప్ లకు దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు.మత్స్యకార వర్గాలకు కమ్యూనిటీ భవనాలు, ఇళ్ల నిర్మాణాలు, తాగునీటి సౌకర్యం, ఆధునిక పద్ధతుల్లో మత్స్య వేట తదితర సౌకర్యాల ఏర్పాటుపై శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.అనంతరం ఆయన ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి ఎన్ పద్మావతి, ఉద్యాన శాఖ అధికారిణి జె జ్యోతి, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ ఎస్ వెంకటరావు, డీఈఓ పీవీజే రామారావు, అటవీ శాఖ అధికారిణి సునీత, ఆర్ ఐ ఒ సాల్మన్, కృష్ణా యూనివర్సిటీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య భగవానుని దీవెనలతో ప్రజలందరూ సౌభాగ్యాలతో....సుభిక్షంగా ఉండాలి:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.04.శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో... రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాముస్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి.... చండీ హోమంలో పూర్ణాహుతిని సమర్పించిన ఎమ్మెల్యేగుడివాడ రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజల కళ్యాణ సౌభాగ్యాల కోసం, రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందటం కోసం మహా చండీ హోమ పూజలు నిర్వహించడం సంతోషకరమని....శ్రీ సూర్య భగవానుని దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో రథసప్తమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని...గుడివాడ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు మరియు అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రవాసాంధ్రుడు భక్తుడు యేలిసెట్టి జగన్ సహకారంతో దేవస్థానం ప్రాంగణంలో విశేష హోమ పూజలు నిర్వహించారు.మంగళవారం ఉదయం నుండి ఘణాపాటిల పర్యవేక్షణలో విశేష సూర్య ఆరాధన - చండీ హోమ పూజలు, మహారుద్రాభిషేక, నవగ్రహజప, సూర్య యంత్రార్చన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా పీఠలపై ఎమ్మెల్యే రాము కుటుంబ సభ్యులు చేకూరు జగన్మోహన్రావు - రజనీ దంపతులు మరియు పలువురు భక్తులు కూర్చుని పూజా కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శాస్త్రోక్తంగా చండీ హోమ పూజలు ముగిసిన అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య హోమగుండంలో పూర్ణాహుతినీ సమర్పించారు.ముందుగా పూర్ణకుంభంతో ఎమ్మెల్యే రాము, రావిలకు స్వాగతం పలికిన వేద పండితులు.... పూజా కార్యక్రమాల అనంతరం వేద ఆశీర్వచనాలు అందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ....పవిత్రమైన శ్రీ రథసప్తమి పర్వదినం రోజు ప్రజల శ్రేయస్సు కోరుతూ గణాపాటీల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పూజల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. సూర్య భగవానుని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే



రాము ఆకాంక్షించారు.గుడివాడ నియోజకవర్గంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను తాను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.రథసప్తమి వేడుకల్లో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పేద పండితులు భైరవభట్ల విజయకుమార్,రాజేశ్వర శాస్త్రి, శేష ఫణి శాస్త్రి.తాసిల్దార్ రామకోటేశ్వరరావు, దేవస్థానం ఈవో కందుల గోపాలరావు,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ,లింగం ప్రసాద్, గుడివాడ పట్టణం టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, పెద్ద సంఖ్యలో భక్తులు, గుడివాడ పట్టణ పురోహిత సంఘ పెద్దలు, వేద పండితులు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# 300 టైలరింగ్ మిషన్లు ఉచితం



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 0 5 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారిపల్లె కెనరా బ్యాంక్ ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయము నందు మహిళలు నమోదు చేసుకొని శిక్షణ పొందిన వారికి ఉచితంగా ఎలాంటి రూపాయి లేకుండా 300 మంది మహిళలకు విడతల వారీగా టైలరింగ్ కుట్టుమిషన్ ఉచితంగా అందించుటకు జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ %డ% ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ సేవా ట్రస్ట్ మహిళా శక్తి సేవా ట్రస్ట్ %డ% ఉమెన్స్ త్రై వ్ ఏ.పీ ఫౌండేషన్ %డ% ఏపీ పీ టీ డీ డీ ఇ ఏ ఉమ్మడి సేవా ట్రస్టుల అనుబంధం ద్వారా ఉచితంగా టైలరింగ్ కుట్టు మిషన్లు ఇచ్చుటకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు కార్యాలయ మహిళా మేనేజర్ హేమలత తెలిపారు మరిన్ని వివరాలు కు కార్యాలయం సమయంలో నేరుగా సంప్రదించవలెను ఫోన్ ద్వారా సమాచారం పొందుటకు 8688529454



# ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ (RSASTF) ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

## పారిపోయిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు

వీరబల్లి ఫిబ్రవరి ,4 (ఆంధ్ర పత్రిక)

అన్నమయ్య జిల్లా వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 9ఎర్రచందనం దుంగలను ఎర్రచందనం టాస్క్ ఫోర్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ. పీ శ్రీనివాస్ గారి అధ్వర్యంలో డీఎస్పీ శ్రీ. జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకంలో ఆర్ఐ (ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ కేఎస్కే లింగాధర్ టీమ్ స్థానిక ఎఫ్బీఒ జి అనిల్ కుమార్ తో కలసి, సోమవారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. వీరు ఆ ప్రాంతంలోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళుతూ మంగళవారం ఉదయం వీరబల్లి మండలం జరికోన వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించినా ఖాతరు చేయకపోవడంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. కాగా వారిలో కొందరు పారిపోగా వెంబడించి ఆరుగురిని పట్టుకోగలిగారు. ఆ ప్రాంతంలో వెతుకగా 9ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి, దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. పారి పోయిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు ఈ కేసును నమోదు చేసుకున్న ఎస్ఐ ఎండీ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# నిమ్మనపల్లె స్థానిక ప్రజల సౌకర్యార్థం స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా శాఖ:

జనసముద్రం న్యూస్, నిమ్మనపల్లె, 04 ఫిబ్రవరి 25:-గత 2 సంవత్సరాలుగా వేచివున్న నిమ్మనపల్లె వాసులకు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా తమ సేవలను నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా తమ నూతన భవనం లో ఎటిఎం మరియు లాకర్ సౌకర్యం తో అందుబాటులోకి తీసుకొచ్చింది. స్థానిక రైతులు మరియు ఇతర వర్గాల ప్రజలకు మంచి అవకాశం అని స్థానికులు అంటున్నారు. ఇప్పటికే నిమ్మనపల్లె లో ఇండియన్ బ్యాంకు మరియు సప్తగిరి గ్రామీణ బ్యాంకు శాఖలు అందుబాటులో వున్నాయి.



## శ్రీ తులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

జనసముద్రంన్యూస్ (దుర్గి), ఫిబ్రవరి 4అన్నదానం ఆకలిని తీర్చగలిగితే అక్షర దానం అజ్ఞానాన్ని తొలగిస్తుందని శ్రీతులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం విద్యార్థులకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వారిచే రూపొందించిన స్టడీ మెటీరియల్ ను దుర్గి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడిగొప్పుల మరియు ఓబులేసుని పల్లె పాఠశాల లోని పదవ తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థినివిద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తున్నదని, దానిలో భాగంగా ఎస్టియు వారిచే రూపొందించబడిన మెటీరియల్ అందించుటకు మా సంస్థ సహకారం అందించామని ,విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి స్కాలర్షిప్ లు మరియు పరీక్షల సమయంలో పోషకాహారం కూడా అందిస్తామని తెలిపారు. దుర్గి మండల ఎస్టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి సి హెచ్ అనంతరామయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఈ మెటీరియల్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో రూపొందించబడిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఓబులేసుని పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే శ్రీ నివాసరావు ,అడిగొప్పుల పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం టి.శ్రీ నివాసరావు, వీరేశ్వరావు, భీమా అప్పారావు, బూసాని శివ కోటేశ్వరరావు మరియు పలువురు పాఠశాల ఉపాధ్యాయులు 10వతరగతి మెటీరియల్ ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు.



# వర్గీకరణ లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ విడుదల చేసిన మంద నాగేశ్వరావు

చిట్వేలి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎస్సీ వర్గీకరణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ఉద్యమాల బాట పట్టిన మాదిగల ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ హైదరాబాదులో ఎల్బీ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ 2025 ఫిబ్రవరి 7వ తేదీన ఉదయం 11 గంటలకు కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న మాదిగ సోదరులందరూ తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద నాగేశ్వర తెలియజేశారు మంద కృష్ణ మాదిగ మాదిగల ఆశాజ్యోతి ఇటీవల ఆయన మాదిగల కోసం చేసిన పోరాటాన్ని గుర్తించి ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించిందని ఆయన చేసే ఉద్యమం న్యాయమైందని పరోక్షంగా ప్రభుత్వ గుర్తించినట్లు ఉందని ప్రస్తుత ప్రభుత్వాలైన తమ కోరికను తీర్చాలని మంద కృష్ణ మాదిగ ఆశయాలు నెరవేర్చడానికి మాదిగలందరూ అలుపెరగని పోరాటం చేసి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఈటమ రాపురం సుబ్రహ్మణ్యం స్థానిక నాయకులు శ్రీనివాసులు వెలగచర్ల సిసింద్రీ టంగుటూరి హరి ప్రసాద్ పాల్గొన్నారుపాల్గొన్నారు



# క్యాన్సర్ పై విద్యార్థినుల అవగాహన ర్యాలీ

జనసముద్రం న్యూస్ విజయపురిసౌత్. ఫిబ్రవరి 4.

ప్రతి ఒక్కరూ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని స్థానిక బాలయోగి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ మంజుల తెలిపారు.మంగళవారం పాఠశాల విద్యార్థినులతో కలిసి క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రిన్సిపాల్ మేరీ మంజుల మాట్లాడుతూ క్యాన్సర్‌ను నయం చేసే వైద్యం అందుబాటులో ఉందన్నారు .ప్రతి ఒక్కరూ ధైర్యంతో క్యాన్సర్‌ను జయించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# కందిచేను ను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

జనసముద్రం న్యూస్ విజయపురిసౌత్.ఫిబ్రవరి 4.

రెండు ఎకరాల కంది చేనును గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన మాచర్ల మండలం హస్నాబాద్ తండాలో మంగళవారం చోటు చేసుకుంది.బాధితుడు కేతావత్ రతన్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం గత జులై నెలలో రెండు ఎకరాల కందిచేను వేసి సాగు చేశాడు.కంది చేను చేతికి రావడంతో కంది మొక్కలను కోసి కట్టలుగా వేశాడు.అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు కంది చేనును దగ్ధం చేయడం తో మాచర్ల ఫైర్ ఇంజిన్ కు ఫోన్ చేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశాడు. విజయపురిసౌత్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్ ఐ షేక్ మహమ్మద్ షఫీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు కేతావత్ రతన్ నాయక్ తెలిపారు



# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పి.

**మొక్కను నాటుతున్న ఎస్పీ దామోదర్.**

జన సముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 4పుల్లల చెరువు .మండలకేంద్రమైన పుల్లల చెరువు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు .స్టేషన్ ఆవరణను,పరిసరాలను ఎస్పీ దామోదర్ పరిశీలించారు. పోలీసులు ప్రజలతో సంబంధాలు కలిగి ఉండి ఫ్రెండ్లి పోలీసింగ్ ను నిర్వహించాలన్నారు. పోలీసులు విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.పోలీసులకు సలహాలు,సూచనలు అందించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు గజ్జ ల్లి.భాస్కర్,కొలుకులూరి.కుమార స్వామి మర్యాద పూర్వకంగా ఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ నాగరాజు,వైపాలెం సిఐ ప్రభాకరరావు,ఎస్సై సంపత్ కుమార్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## వరి పంటను పరిశీలిస్తున్న ఏవో నిర్మలాదేవి.

## వరి పంటకు ఎరువులను మోతాదు ప్రకారం వాడాలి.

జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 4 పుల్లల చెరువు.

రబీ పంట లో వరి నాట్లు పూర్తయ్యాయని,ఎరువులను మోతాదు ప్రకారం వాడాలని మండల వ్యవసాయాధికారిని పి.నిర్మలాదేవి అన్నారు.మండలం లోని ఇసుక త్రిపురవరం,మానేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళ వారం జరిగింది.ఈ సందర్భంగా ఏవో నిర్మలాదేవి మాట్లాడుతూ,యూరియా 110 కేజీల,ఎస్ ఎస్పీ 75 కేజీలు,పోటాష్ 25 కేజీలు ఎకరాకు వాడాలని ఆమె తెలిపారు.యూరియా ఐదు దఫాలుగా,పోటాష్ రెండు దఫాలుగా,ఎస్.ఎస్ పి మొత్తం దుక్కిలో వేయాలని ఆమె తెలిపారు.యూరియా దుక్కి లో ఒకసారి,45 రోజు లకు ఒకసారి,పూత దశలో ఒకసారి వేయాలని ఆమె అన్నారు.దీనివలన పోషకాల లభ్యత బాగా ఉంటుందని ఆమె తెలిపారు.పోటాష్ దుక్కిలో ఒకసారి,పూతదశలో ఒకసారి వేయాలన్నారు.దీని వలన గింజ గట్టిపడుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలోవిఎఏ లు వసంత రెడ్డి,కొండా నాయక్,వెటర్నరీ అసిస్టెంట్ దీవెనమ్మ,రైతులు పాల్గొన్నారు.



## పీలేరు బస్టాండ్ కు వెళ్లని నాన్ స్టాప్ ఆర్టీసీ బస్సులు.

జనసముద్రం న్యూస్, పీలేరు, 4 ఫిబ్రవరి 2025: ప్రయాణికుల సౌకర్యార్థం మదనపల్లె డిపో అధికారులు మదనపల్లి – తిరుపతి మరియు తిరుపతి –మదనపల్లి నాన్ స్టాప్ సర్వీసెస్ ను సింగల్ స్టాప్ (పీలేరు) గా ఇటీవలే మార్చి నడుపుతున్నారు, ఈ బస్సులు పీలేరు బస్టాండ్ లోనికి వెళ్లడం లేదు. బస్టాండ్ వెలుపల ప్రయాణీకుల ను దింపడం, ఎక్కించుకోవడం చేయుచున్నారు. సదరు బస్సులు పీలేరు లోని రైల్వేస్టేషన్,అజంతా మిట్ట, జీవోవీటి హాస్పిటల్ మరియు పీలేరు క్రాస్ రోడ్ వద్ద నిలిపి ప్రయాణికులను ఎక్కించు కొంటె పీలేరు ప్రాంత ప్రయాణికులకు సింగల్ స్టాప్ సౌకర్యం అందుతుంది. ఆర్టీసీ ఉన్నతస్థాయి అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోని సింగల్ స్టాప్ సర్వీసు బస్సులలో రైల్వేస్టేషన్, అజంతా మిట్ట, జీవో వీటి హాస్పిటల్ మరియు క్రాస్ రోడ్ లోని ప్రయాణికులను ఎక్కించుకొని, ప్రయాణికులకు సౌకర్యం,ఆర్టీసీ ఆదాయం పెంచాలని ప్రయాణీకులు కోరుకుంటున్నారు.



## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

దామరచర్ల మండలం.ఫిబ్రవరి 4.(జనసముద్రం న్యూస్):మండల పరిదిలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన పడిగపాటి సైదిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే మరియు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు వారి స్వగృహమునకు వెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట దుర్గం పూడి నారాయణరెడ్డి ,ఎండి యూసుఫ్,ఆంగోతు హాతిరాం,ధారగాని వెంకటేశ్వర్లు, పలసాని రాంరెడ్డి,పెద్ద కోటిరెడ్డి,సోము సైదిరెడ్డి,చంద్రశేఖర్,కందుల నాగిరెడ్డి,పడేగపాటి సైదిరెడ్డి, పున్నానాయక్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## తుమ్మల యుగంధర్ పుట్టినరోజు

## వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వరావుపేట వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువ కెరటం బడుగు ప్రజల ఆశాజ్యోతి తుమ్మల యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా అశ్వరావుపేట మండల కేంద్రం కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో లో కేక్ కట్ చేసి స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు. జేష్ట సత్యనారాయణ చౌదరి. కో అప్సన్ పాషా.జల్లిపల్లి దేవరాజు. మహేష్ గంగాధర్. భూక్యా ప్రసాద్. చెమటబోయిన సత్యనారాయణ. రాములు.రాజేష్. బుక్య శ్రీనివాసరావు. దొంతి కుంట రాంబాబు. చిన్నంశెట్టి రాజు. యూత్ కాంగ్రెస్ ఆకిరిపల్లి రాంబాబు. ఆగిరిపల్లి సతీష్. ధరావతు మంగారావ్. ఏ.నాగేంద్ర. కే పండు. తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కలిగించే “పదార్థాలకు “దూరంగా ఉందాం

### ఆశా కార్యకర్తలకు క్యాన్సర్ జబ్బుపై ప్రత్యేక అవగాహన







జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 04,

మంగళవారం ఉదయం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ తరపున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బాణో త్ కళావతి బాయ్, జిల్లా అసాంక్రమిక వ్యాదుల నియంత్రణ పోగ్రాం అదికారి డాక్టర్ రామారావు అదేశాల మేరకు మండల పరిధిలో పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు ,డాక్టర్ చెరుకూరి దివ్యశృతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పీహెచ్ సి లో ఆశ డే సందర్భంగా ఫిబ్రవరి 4న ప్రపంచక్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా పలు రకాల క్యాన్సర్ లు ఏ విధంగా సంక్రమిస్తాయి అనే విషయం మీద వర్క్ షాప్ (అవగాహన సదస్సు)నిర్వహించినారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నిరోధించాలని నూనెలో పదే,పదే మరిగించి, ఉడికించిన పదార్థాలు తినవద్దు అని పాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి అని, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ సంచులు బదులు క్లాత్ బ్యాగ్ లు వాడాలని, అదే విధంగా విపరీతమైన ప్లాస్టిక్ కవర్లు వాడి పారేయటం వలన ఎన్నో జంతువులు జబ్బులకు గురి అవుతూన్నాయి అని, ఆడ, మగ వారికీ వ్యాపించే పలు రకాలు క్యాన్సర్ లు ప్రారంబలోనే గుర్తించి చికిత్స పొందాలి అని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు,డాక్టర్ దివ్య శృతి, హెచ్ఇఓ గోవింద్ హెల్త్ సూపర్ వైజర్ లు సుబ్బలక్ష్మి, సరోజినీ, లంకా కొండయ్య, హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్, నాగేశ్వరావు పార్మసిస్టు పద్మజ, ఎఎన్ఎమ్ లు వి విజయ కుమారి, భారతి, లక్ష్మి, సత్య వాణి, విజయ కుమారి, విజయలక్ష్మి, నాగమణి, రాజేశ్వరి, సావిత్రి, సునీలారాణి వివిధ గ్రామాల్లో పని చేసే ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం లంకా కొండయ్య వస్త్ర సంచులు ఉపయోగించడం ద్వారా ప్లాస్టిక్ వాడకం తగ్గించవచ్చు అని కొంతమందికి ఉచితంగా వస్త్ర సంచులు పంపిణి చేసినారు.

# జన్నారం పట్టణ కేంద్రంలో బుధవారం రోజున నిరవధిక బంద్

**అటవీశాఖ ఆంక్షల ఎత్తివేత కొరకు రేపటి నుండి జన్నారం మండల నిరవధిక బంద్ మరియు మహా ధర్నాకు పిలుపు**

**తేదీ:05.02.2025 నుండి ఆంక్షలు ఎత్తివేస్తే వరకు నిరవధిక బంద్**

**ఆంక్షలు ఎత్తివేసేవరకు మహా ధర్నా**

**స్థలం : అంబేద్కర్ విగ్రహం**

**ఉదయం 9 గంటల నుండి**









ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4 రోజు రోజు జన్నారం ప్రజలపై, ఇక్కడి ప్రాంతం పై అటవీశాఖ అధికారులు ఆంక్షల పేరిట చెక్ పోస్టులు పెట్టీ దిగ్బంధించి ప్రజలను ఇబ్బంది పెడుతూ ఇక్కడి అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు2007 నుండి రాత్రి సమయంలో భారీ వాహనాల రాకపోకలను నిషేధించారు2013లో భారీ వాహనాల రాకపోకలపై పూర్తిగా 24 గంటలు నిషేదించారు2017 నుండి చెక్ పోస్టులపై పర్యావరణ సెస్ పేరిట పన్ను వసూలు చేస్తున్నారుఇప్పుడు 9 తర్వాత ప్రయాణికుల వాహనాలు పూర్తిగా నిషేదం మరియు ఆధార్ కార్డు చూపించి రావాలి అని దేశం అత్యవసర పరిస్థితిలో ఉన్నట్టు ఆంక్షలను విధిస్తున్నారు ఇలా ఒక్కొక్కటిగా అటవీశాఖ వారు మన ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రజలు వలసపోయే స్థితిని తీసుకువస్తున్నారు వీటన్నిటికీ గత 15 సంవత్సరాల నుండి మన మౌనమే కారణంజన్నారం మండలం మీదుగా వెళ్ళు రహదారుల గుండా వాహనాల రాకపోకలపై అటవీశాఖ ఆంక్షలు పూర్తిగా ఎత్తివేసేవరకు రేపటి నుండి ప్రజలందరు స్వచ్ఛందంగా నిరవధిక బంద్ పాటించి, మహా ధర్నా కొరకు కుటుంబసమేతంగా రావాలని కోరుచున్నాము..????ఇది జన్నారం మండలంలోని ప్రతీ పౌరుడి సమస్య...ఇట్టి నిరవధిక బంద్ మరియు మహా ధర్నా కు పార్టీలకతీతంగా ప్రజలందరు,పార్టీ నాయకులు,వర్తక వ్యాపార సంఘాలు,కుల సంఘాలు, రవాణా వాహన సంఘాలు,విద్యా సంస్థలు తదితరులు అందరూ పాల్గొని మనం అందరం కలిసికట్టుగా ఆంక్షలను ఎత్తివేసే వరకు ధర్నా విరమించుదు లేదు, మార్కెట్ తీసుదు లేదుఇదే చివరి అవకాశంఇప్పుడు కాకుంటే మరెప్పుడూ కాదురండి కదలి రండిచేయి చేయి కలుపుదాం జన్నారం మండలానికి అటవీశాఖ నుండి స్వాతంత్ర్యాన్ని సాధించుకుందాండిమాండ్లు:1. జన్నారం మీదుగా లోకల్/నాన్ లోకల్ అన్ని రకాల ప్రజా రవాణా వాహనాలను ఎటువంటి ఆంక్షలు లేకుండా 24 గంటలు రాకపోకలకు అనుమతించాలి2. లక్షెట్టిపేట నుండి జన్నారం మీదుగా అదిలాబాద్ %ఠ% నిర్మల్ వైపు వెళ్లే అన్ని రకాల లోకల్ %ఠ% నాన్ లోకల్ భారీ వాహనాలను ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రాకపోకలకు అనుమతించాలి 3. అటవీశాఖ చెక్ పోస్టులపై వసూలు చేస్తున్న పర్యావరణ సెస్ పన్నును పూర్తిగా నిషేధించాలి

# రాక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**అ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి**

**-బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్**



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.04)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే (వసంత పంచమి) పేరుతో అక్రమంగా అడ్మిషన్లు నడుపుతున్న రాక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున బీబీనగర్ మండల విద్యాధికారి(ఎంఈఓ) సురేష్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జక్కినగేష్ మాట్లాడుతూ బీబీనగర్ మండల పరిధిలో రాఘవపురం గ్రామ శివారులో ఉన్న,నూతనంగా నిర్మించబడే రాక్ వుడ్ ఇంటర్ నేషనల్ స్కూల్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అనేక రకాల అడ్మిషన్లు పేర్లతో విద్యార్థుల నుంచి వేల ఫీజులు తీసుకుంటున్నారు.జిల్లాలోని ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించకుండా ఫీజులు మాత్రం వేలకు వేలు వసూలు చేస్తున్నరన్నారు.పాఠశాలలో సరైన మౌలిక వసతులు నీటి సౌకర్యం మరుగుదొడ్ల కరువయ్య లమని అన్నారు.పాఠశాలలో ఫైర్ సేఫ్టీ. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు.సెలవు రోజుల్లో సైతం పాఠశాలను కొనసాగిస్తూ విద్యార్థుల మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నరని పేర్కొన్నాడు.జిల్లాలో ఇప్పటికే పాఠశాలల్లో విద్యకు చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్యార్థుల నుండి వేల రూపాయలను వసూలు చేస్తూ విద్యార్థులకు తల్లిదండ్రులకు అనేక ఇబ్బందులు గురిచేస్తున్నారు వారు అన్నారు.డబ్బులే ప్రధాన ఎజెండాగా నడిపిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు.రాక్ వుడ్ 2024-25 విద్యా సంవత్సరం పూర్తి కాకముందే విద్యార్థుల నుండి అనేక అడ్మిషన్ల పేరుతో అడ్మిషన్లు ప్రారంభించారని వారు విమర్శించారు.రాక్ వుడ్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోని ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్న,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పశ్చిమట్ల వంశి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గంగిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ

## నాణ్యత హామీ ప్రమాణాల సెంట్రల్ టీం వర్చువల్ సమావేశం

జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 4: జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ హామీ ప్రమాణాల(ఎన్ క్యు ఏఎస్) సెంట్రల్ టీం తో ఆన్లైన్ వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని నాణ్యత ప్రమాణాలను,వైద్య సేవలను వర్చువల్ ద్వారా ఎన్ క్యు ఏఎస్ టీం పరిశీలించారు. ఇతర వివరాలను వైద్య సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా నాణ్యత ప్రమణాల కమిటీ మేనేజర్ టి.సాగర్ మాట్లాడుతూ జాతీయ హామీ ప్రమాణాల కేంద్ర బృందం గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పిహెచ్సి) లకు కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇచ్చి 3సంవత్సరాల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నాణ్యత హామీ ప్రమాణాల టీం మేనేజర్ టీ.సాగర్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అనితా,మెడికల్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ ముస్తఫా,డాక్టర్ శివ ప్రతాప్,ఆయుష్ మెడికల్ అధికారి డాక్టర్ వేద శ్రీ,ప్రశాంత్ (డి పి ఓ), ఎ.మౌనిక అసైన్మెంట్ క్వాలిటీ మేనేజర్(ఎ క్యు ఎం),గట్టయ్య(ల్యాబ్ టెక్నీషియన్),శిరీష, ఎఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాలీబాల్ గ్రౌండ్ లో లైటింగ్

## ఏర్పాటుచేసిన మాజీ సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.04)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం జమీలాపేట్ గ్రామంలో వాలీబాల్ గ్రౌండ్ లైటింగ్ సమస్యను గ్రామ యువకులు తెలుపగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కొమ్మిడి ప్రేమలత సుభాష్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ తిప్రబోయిన శ్రీకాంత్ యాదవ్ యాదవ్ లు సొంత నిధులతో లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో యువత క్రీడల్లో రాణించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిప్రబోయిన మల్లేష్ యాదవ్,కదారి వెంకటేష్,బండారి సురేష్,బండారి మహేందర్,బర్ల మల్లికార్జున్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు,అరుణ్,ఎరుకల నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రజలందరికి నచ్చిన మోదీ సర్కార్ వికసిత్ భారత్

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ. కేంద్ర ఆర్థిక మంత్రి .నిర్మల సీతారామన్. పాలాభిషేకం ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, రూరల్ బిజెపి అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనువాసు. ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై అటల్ జీ చౌరస్తా లో పాలాభిషేకం నిర్వహించారు.బిజెపి పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి,ఎర్రవోలు శ్రీనువాసు. మాట్లాడుతూ.మోదీ పాలనలోనే ఆదాయపు పన్ను పై అత్యంత అధిక మినహాయింపు పరిమితులు ఇవ్వబడ్డాయి.మొదటి నుండి మధ్య తరగతి ప్రజల ప్రగతికి పాటుపడిన ఏకైక ప్రధాని మన నరేంద్ర మోదీ.మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన కల నెరవేరింది.ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ. నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 - 26తో మధ్యతరగతి కుటుంబాలపై, ఉద్యోగులపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించింది. 12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో కొన్ని కోట్ల మంది ప్రజలు సంబరాలు చేసుకోవడానికి కారణమైన ప్రధాని.నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. ప్రజలందరి తరఫున హార్దిక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దుర్గయ్య, నాగర్ కర్నూలు జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్స్ చెక్కల లక్ష్మణ్, మాలే శ్రీశైలం గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ సుందూర్ శేఖర్, బైకని శ్రీశైలం యాదవ్, దుడ్డు కృష్ణ,



రాములు బిజెపి నాయకులు నాగిళ్ల బుచ్చయ్య, మోక్తాల వెంకటయ్య, జంతుక జానయ్య, గజ్జె ఆనంద్, విష్ణు చారి, పద్మ ప్రశాంత్, వడ్డే రాజు, సింహాద్రి, బైకని అశోక్, పద్మ ప్రశాంత్, శ్రీనివాస్, నాగిళ్ల సందీప్, బాబూ, ప్రవీణ్ రెడ్డి, రవి నాయక్, కేశవులు, నర్సింహ, శ్రీనివాస్, పవన్, బాలు, భీష్మ, శ్రీహరి, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన,ఎస్సి వర్గీకరణ అంశం పై అసెంబ్లీ సమావేశానికి విచ్చేసిన

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియాపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిహైదరాబాద్ అసెంబ్లీ లో ఈరోజు జరుగుతున్న బీసీ కులగణన,ఎస్సి వర్గీకరణ అంశం పై అసెంబ్లీ సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.బీఅరెస్ ఎమ్మెల్యే లు చేస్తున్న ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తిప్పికొట్టారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు చేపట్టిన కులగణన భారతదేశనికి రోల్ మోడల్.యాభై రోజులు,నూట పది మంది అధికారులతో కులగణన చేపట్టి విజయవంతం చేసుకున్నాము.బీసీ కులగణన పై ప్రత్యేకంగా అసెంబ్లీ ఏర్పాటు చేసి ప్రత్యేక చర్చల కోసం సమావేశం పెడితే చర్చల్లో పాల్గొనే దమ్ము ధైర్యం లేక సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.బీసీ నాయకుడైన గంగుల కమలాకర్ కు మీడియా ముందు బీసీల గురించి మాట్లాడే అర్హత నైతిక విలువ లేదు.గతంలో మీరు చేసిన సమగ్ర కుల సర్వే చేసి ఫాం హౌస్ లో పెట్టారు.భావి ప్రధాని రాహుల్ గాంధీ గారు గత జరిగిన ఎలక్షన్స్ లలో కులగణన చేయలని మ్యానిఫెస్టోలో పెట్టారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ఏర్పడిన తర్వాత గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో యాభై రోజులలో కులగణన చేసాము.ఈ కులగణన వల్ల బీసీలకు పెద్దపీట వేయడం జరిగింది. అదేవిధంగా మేమెంతో మాకంతా అనే వాట దక్కే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుంది.అసెంబ్లీని మేము మీలాగా ఏకపక్షంగా నిర్వహించాలనుకోలేదన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తితో అందరినీ చర్చలో భాగస్వామ్యం చేయాలన్నదే మా అభిమతం ఒకళ్లిద్దరితో సభలో మాట్లాడించి సభను వాయిదా వేసుకొని



పోయే సంస్కృతి మాది కాదు.ఎజెండాపైన సభలో సమగ్ర చర్చ జరగాలన్నదే మా ఆలోచనబీసి కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై మంత్రివర్గంలో సమగ్ర చర్చ జరుగుతోంది. అందుకే సభను వాయిదా వేయాల్సి వచ్చింది.హరీష్ రావు, బిఆర్ఎస్ సభ్యులు అందోళన చెందాల్సిన అవసరం లేదు.ఎజెండాలోని అంశాలపైన వారు మాట్లేందుకు సభాపతి అవకాశం ఇస్తారు, ఇవ్వాలని మేము కూడా కోరుతాం.ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడటం ఆపాలి.అసెంబ్లీ లో చర్చలో పాల్గొనండి బీసీ లకు పెద్దపీట వేయడం కోసం మా ప్రభుత్వం పని చేస్తోంది.

# దేశ ఉజ్వల భవిష్యత్ కు దిక్సూచి కేంద్ర బడ్జెట్ - మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### -మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.04)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-ఫిబ్రవరి నెల 1వ తేదీన ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పై హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఘట్కేసర్ లో మండల మున్సిపల్ అధ్యక్షులు బస్వ రాజు గౌడ్,మహిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులతో కలిసి మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు సంస్కరణలు మరొకవైపు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం ఇంకొకవైపు వేతన జీవుల టాక్స్ వెతలను దూరం చేసే విధంగా 12.75 లక్షల వరకు పన్ను రాయితీలను కల్పించడం ద్వారా దేశ ప్రగతి,భవిష్యత్ ను కొత్త పుంతలు తొక్కించే బడ్జెట్ గా దీన్ని ఆయన అభివర్ణించారు.కానీ రాష్ట్రంలో కళ్ళుండి చూడలేని,అవినీతి కూపల్లో కూరుకుపోయిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ పై సన్నాయి నొక్కడం వారి అల్పబుద్ధికి నిదర్శనం కేంద్ర ప్రభుత్వ నిధులు సహకారంతోనే రాష్ట్రంలో జరిగే అభివృద్ధి సంక్షేమం నడుస్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కోమ్మిడి శోభ దామోదర్ రెడ్డి,నాయకులు గుండ్ల ఆంజనేయులు,కాలేరు రామోజీ,గుండ్ల బాలరాజు,రామతీర్థ,కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,మాయ నరేష్,మన్యం పల్లె మాధవి,కె.స్వప్న,రమాదేవి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినిల అవస్థలు**

**ప్రయోగశాల లేక సాగని ప్రాక్టికల్స్.**

**3 రోజులకొకసారి సానాలు ఆపరిశుభ్రంగా గదులు....వాష్ రూంలు**

**అరకుర వసతులు .... అనేక సమస్యలు.**

**మహిళా వార్డెన్ లేక ఇబ్బందులు.**

**తక్షణమే ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా వార్డెన్ నియమించాలి.**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 4



మహబూబబాద్ జిల్లా పరిధిలోభవిష్యత్తు మీద ఎంతో ఆశతో ఉన్న చదువులు చదవాలని ఊరుగాని ఊరు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థినిలు ఎంతో అవస్థ పడుతున్నారు. మహబూబాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో అరకొర వసతులు అనేక సమస్యలతో విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో గదులు లేక ఆపరిశుభ్రంగా ఉన్న గదులు వాష్ రూంలలో దుర్గంధం భరించలేక త్రాగడానికి, స్నానాలకు నీళ్లు లేక అవస్తులు పడుతున్నారని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానిలో గత రెండు సంవత్సరాల క్రితం జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో ఐటీడీఏ కు చెందిన భవనంలో తరగతులు హాస్టల్ నిర్వహిస్తున్నారు. మొదటి రెండో సంవత్సరం కలిపి సుమారు 200 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. వందల మందికి పైగా ఉన్న విద్యార్థినిలకు అద్దె భవనంలో హాస్టల్ వసతి కల్పించారు హాస్టల్లో కనిస్తా సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హాస్టల్లో గత అనేక రోజులుగా నీళ్లు సరిగా రావడం లేదు. హాస్టల్ కు ప్రత్యేక బోరు బావి గాని లేకపోవడంతో మిషన్ భగీరథ నీటిని ఉపయోగించవలసిన దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మిషన్ భగీరథ కుళాయిల నీళ్లు రెండు రోజులకు ఒకసారి రావడంతో నీళ్లు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బాలికల స్నానానికి హాస్టల్ బయట ఉన్న బోరింగ్ వద్దకు బకెట్లతో వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపరించింది అని అన్నారు. దీంతోపాటు రాత్రి కూడా త్రాగడానికి నీళ్లు కూడా సరిగా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాష్ రూమ్ లో నీళ్లు సరిపోక దుర్గంధం వెదజల్లుతుంది. హాస్టల్ గదులను వాష్ రూంలను వారానికొక్కసారి కూడా శుభ్రం చేయడం లేదని తెలిపారు. ఫ్యాన్లు సరిగా లేవని, అంతేగాక హాస్టల్ విద్యార్థులకు మెస్ లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. మెస్ లో ఉదయం అల్పాహారం సరిగా పెట్టడం లేదు చివరిగా వచ్చిన వారికి అల్పాహారం సరిపోవడం లేదని అన్నారు. మెస్ లో కేవలం ఒక కూర సాంబార్ పెరుగు మాత్రమే ఇస్తున్నారు. ఫ్రై కూరగాయలు స్నాక్స్ పండ్లు ఇవ్వడం లేదు. విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాల లేకపోవడంతో ల్యాబ్ సౌకర్యం లేకపోవడంతో ప్రాక్టీకల్స్ చేయడం లేదని తెలిపారు. కేవలం థియరీ తరగతులు మాత్రమే నిర్వహిస్తున్నారు. ప్రాక్టికల్స్ తరగతులు నిర్వహించడం లేదు. దీంతో విద్యార్థులలో బయాందోళన నెలకొంది. కళాశాలలో ఒక్కొక్క సంవత్సరంలో నాలుగు గ్రూపులు నిర్వహిస్తున్నారు. కళాశాలలో సిఎస్ఈ, ఈఈఈ , ఈసీఈ, సిఎస్ సిబి నాలుగు కోర్స్ లు నిర్వహిస్తున్నారు. హాస్టల్ రూమ్ లో సరిపోను లేకపోవడంతో ఒక్కొక్క రూమ్లో పదిమంది నుంచి 15 మంది బాలికలను కేటాయిస్తున్నారు. బాలికల సౌకర్యాలు చూసుకోవడానికి మహిళా వార్డెన్ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం హాస్టల్లో ఏఎన్ఎం సౌకర్యం కూడా లేదని తెలిపారు. ఈ ఏడాది హాస్టల్ను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావులు సందర్శించి పరిశీలించారు. మీకు సమస్యలు ఉన్న చెప్పండి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు కానీ హాస్టల్ సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ప్రిన్సిపాల్ కు విన్నవించినప్పటికీ చూద్దాం అంటున్నారే తప్ప పూర్తిస్థాయిలో సమస్యలకు పరిష్కారం అయ్యేటట్టు చూడట్లేదు. ఊరికి దూరంగా మనుషుల సంచారం లేకుండా ఉన్న హాస్టల్కు సెక్యూరిటీ కల్పించాలని నీటి సమస్యలు పరిష్కరించాలని ప్రయోగశాల రూపొందించాలని మహిళా వార్డెన్ ను నియమించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ డిమాండ్ చేశారు.



## పదోన్నతి పొందిన ఎస్ఐ యాదయ్యకు సన్మానం

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్. ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న యాదయ్యకు ఎస్ఐగా ప్రమోషన్ రావడంతో బీజేపీ నాయకులు వడ్డె రాజు మంగళవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆయనను పూలమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్ఐగా ప్రమోషన్ రావడంతో చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే రాజు, అశోక్, గిరి, మహేశ్, అమర్, రహీమ్ తదితరులు ఉన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.04)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్ లో బీబీనగర్ పట్టణ శాఖ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించవలసిన విధివిధానాలపై వార్డుల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అలవి గాని,అమలుకు సాధ్యము గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది కాలము పూర్తయిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని వారు ఆరోపించారు.ఎన్నికల హామీలు అమలు చేసేంతవరకు ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇందిరమ్మ గృహాలు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ నాయకుల పైన ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ%శీ% ఖాయమని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ,మిట్టు,దేవరకొండ శ్రీనివాస్,సోమ శ్రీనివాస్ రెడ్డి,కట్ట నరేష్,కుషాంగుల మురళి మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడ్చల్ వద్ద జరిగిన

## రోడ్డుప్రమాదంలో శనిగపురం కు చెందిన యువడాక్టర్ మృతి

### మేడ్చల్ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామానికి చెందిన యువడాక్టర్ చుక్క శ్రీచరణ్ మృతిచెందారు..శనిగపురం గ్రామానికి చెందిన చుక్క శ్రీనివాస్ కుమారుడైన శ్రీచరణ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన వార్త తెలియగానే మహబూబాబాద్ మాజీఎంపి, బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత హుటాహుటిన హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి చేరుకుని మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు.కష్టపడి చదివి డాక్టర్ గా స్థిరపడుతున్న సమయంలో ముప్పై సంవత్సరాలైన నిండకుండానే శ్రీచరణ్ మృతిచెందడంతో శనిగపురం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి..









## కాంగ్రెస్ నాయకులకు గండి చిత్తారమ్మ జాతరకు ఆహ్వాన పత్రిక అందజేసిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.04)

జనసముద్రం న్యూస్ షామీర్పేట మండలం పొన్నాల గ్రామంలో ఈనెల 9న జరిగే గండి చితారమ్మ పెద్దమ్మ జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ కి,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కి,బి బ్లాక్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ కి,జవహర్ నగర్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కి,గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ కి,కీసర మండల శాఖ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పొన్నాల గ్రామం మాజీ సర్పంచ్ సత్యనారాయణ,మాజీ ఉపసర్పంచ్ స్వామి రమేష్,గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే

## మేకల వీరన్న యాదవ్ టిపిసిసి ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంబిసికులగణనపూర్తిచేసినశుభ సందర్భంగా.. .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పాలాభిషేకం చేసి అనంతరం, స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ ముందు బిసి కులగణన చేస్తా అని చెప్పి మాట తప్పకుండా బీసీల కులగణన చేయడం సంతోష్ ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చిన బీసీల పట్ల ప్రేమున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలపై పూర్తి సంపూర్ణమైన అవగాహన ఉంది. కాబట్టే ఈ బీసీ కులగణన చేయడం జరిగింది అని మాట్లాడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు..

మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ పాషా కాంగ్రెస్ పార్టీ గాంధీపురం అధ్యక్షులు రావిశెట్టి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజమ్మ, వల్లపు బాలకృష్ణ వాడపల్లి ఉప్పన్న పెంద్ర గోపి,జగణాల నాగరాజు, అజయ్, కుమార్, అజయ్, తదితరులు పాల్గొన్నారు...

# ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి, ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్

## ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4

మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ పత్తిపాక మంగలి కాలనీ, రాజలిపేట లో నిర్వహించిన హెల్త్ క్యాంపుకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మానుకోట జిల్లా కేంద్రంకు చెందిన శ్రీసత్య లయన్స్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపుకు విశేష స్పందన లభించింది. వృద్ధులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలోవిచ్చేసి తమ ఆరోగ్య సమస్యలు తెలుపుకున్నారు. శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్, బేరా సొసైటీ చైర్మన్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో పత్తిపాక మంగళి కాలనీ, రాజలిపేట నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రజలనుంచి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, ఎండి జనరల్, బీపీ, షుగర్, మూత్ర పరీక్షలు, థైరాయిడ్ పరీక్షలు చేసి, మందుల పంపిణీ, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు.

బోడ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో మంగళవారం మహబూబాబాద్ మంగళ కాలనీలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈశిబిరం పేదలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి ఫీజు లేకుండా మన ఇంటి దగ్గరికి వచ్చి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు. మానుకోట మున్సిపాలిటీ విలీన గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నందుకు, మరియు అవగాహన కల్పిస్తున్న శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ లకు ప్రతేక ధన్యవాదములు. ఈఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమంలో శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, అంగోత్ అఖిల్, యూత్ బోడ శ్రీనివాస్, బాధవత్ వినోద్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, జీఎన్ఎమ్ వాంకుడోత్ వెన్నెల, ఏఎన్ఎమ్, ఆశ వర్కర్స్, సీతారాం, సతీష్, మరియు రాజలిపేట, పత్తిపాక మంగళి కాలనీ, ఎస్టీ తండా ప్రజలు, యువకులు, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో అనంతరం మోడల్ స్కూల్ లో ప్లే గ్రౌండ్ పనులు ప్రారంభం..

**- రెండు రోజుల క్రితం మాట ఇచ్చాడు నేడు పనులు ప్రారంభమయ్యాయి ...**
**- కిసాన్ పరివార్ డాక్టర్ . వివేక్ ....**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో అనంతరం మోడల్ స్కూల్ లో గ్రౌండ్ లేక పిల్లలు కి ఆడుకోవడానికి ఇబ్బంది పడుతున్న సందర్భంగా డాక్టర్ వివేక్ ని అడగగా తక్షణమే స్పందించి జెసిబి ని పంపించి పనులు ప్రారంభించడం జరిగింది...

ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో దగ్గర ఉండి పనులు చేపిస్తున్న కిసాన్ పరివార్ టీమ్ సభ్యులు హరిబాబు విష్ణు నాయక్ గుగులోతు శివవర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం అదనపు ఎస్ఐ రాథోడ్ తానాజీ గుండెపోటుతో హఠాత్తుగా మరణించాడు



జనసముద్రం న్యూస్ జన్నారం మండలం:

ఫిబ్రవరి 4 మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పోలీస్ స్టేషన్లో అదనపు ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాథోడ్ తానాజీ 60 సంవత్సరాలు ఈ రోజు తెల్లవారుజామున రెండు గంటల సమయంలో హఠాత్తుగా గుండెపోటుతో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో మరణించాడు ఆయన మృతి పట్ల జన్నారం మండలంలోని ప్రజలు కన్నీరు మున్నీరుగా వీలపించారు ఆయన చేసిన ఉద్యోగరీత్యా బాధ్యతలను మరువలేనివని జన్నారం మండల ప్రజలు వాపోయారు అనంతరం ఆయన మృతి దేహాన్ని ఆయన స్వగ్రామమైన ఏంద గ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు అంత్యక్రియలకు జన్నారం మండల ప్రజలు భారీ ఎత్తున తరలి వెళ్లారు

# బోరు మోటార్ రిపేర్ చేయిస్తున్న మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి 4)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ పరిధిలోని జంఖన్న గూడెం వద్ద సీతనగర్ వెళ్ళే వాటర్ బోర్ కాలిపోయి వారం రోజులు గా వాటర్ రాక ఇబ్బంది ఉండటంతో తాజ మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి మున్సిపల్ సహకారంతో రిపేర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూసామని తెలియజేశారుఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో ఉద్యోగులు రిటైర్ అయి గత ఏడు సంవత్సరాల నుండి రావాల్సిన బకాయిలు వెంటనే ఇప్పించాలి



మహబూబాబాద్ జిల్లా
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4

మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ఉద్యోగులు రిటైర్ అయి గత ఏడు సంవత్సరాల నుండి రావాల్సిన బకాయిలు అందక పడే ఇబ్బందిని మహబూబాబాద్ డిపో మేనేజర్ కి స్వయంగా కలిసి తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు లీవ్ ఎన్కాష్మెంట్(టి ఎల్ ఈ ) 2.గ్రాజిటీ మరియు డిఫరెన్స్ 3.ఆర్ పి ఎస్ 2017 ఏరియర్స్ 4 సిసిఎస్ నుంచి రావాల్సిన బకాయిలు రాక సర్వీసులో ఉండగా పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు, అనారోగ్య కారణాలకు ఖర్చు చేయడం వల్ల అప్పుల పాలై ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అట్టి డబ్బులు వెంటనే చెల్లించాలని మైబాద్ డిపోలో సుమారు 50 మంది రిటైర్డ్ ఉద్యోగులు డిఎం ని కలిసి ప్రతి ఒక్కరి వ్యక్తిగత దరఖాస్తును డబ్బులు ఇప్పించాలని కోరడం జరిగింది. గతంలో ప్రభుత్వం డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేయగా ఇప్పటి ప్రభుత్వ0 అయినా చేస్తుందని ఆశించామని తెలిపారు. అదే విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ మూడు పూలు, ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నందున ఆర్టీసీని అభివృద్ధి చేసిన రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరడం జరిగింది. మరియు ఆర్టీసీ మెయిన్ డైరెక్టర్ గారు మరియు ముఖ్యమంత్రి కూడా వెంటనే స్పందించి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరడం జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు ఆర్. ముత్తయ్య, పట్టాభి లక్ష్మయ్య, బాలనాగు నాగేశ్వరరావు, మాచర్ల సుధాకర్, ఎండి రంజాన్, జి హరికుమార్, సోమేశ్వరరావు, జగన్, బ్రహ్మయ్య, సోమయ్య, పుల్లారెడ్డి, కోటయ్య, పరశు రాములు, రాజమల్లు, వెంకన్న, కృష్ణమూర్తి, పిల్లి రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, కనకతారా తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో విచ్చలవిడిగా బెల్టు షాప్స్"

**- "రోడ్ కు ఇరువైపుల బెల్టు షాప్స్ చూసి చూడనట్టు అధికారులు వ్యవహరిస్తున్నారని అభియోగం"**
**- "భువనగిరి మండలం అనాజీపురం దాబాలో మద్యం అమ్మకాలు"**
**- "వైన్స్ షాప్ కు ఆనుకొని దాబాలు పేరు దాబా హెూటల్ లోపల బారుల మద్యం"**
**- "అబ్కారీ అధికారులు రైడ్ చేసే రోజు ముందే ధాబా హెూటల్స్ కు సమాచారం అందుతుంది ఆరోపణలు గుప్పుమంటున్నాయి "**
**- " ఆబ్కారీ అధికారులకు ఫోన్ చేసి సమాచారం ఇద్దాం అన్న ఫోన్ లిఫ్ట్ చేయని అధికారులు"**
**- "అబ్కారీ శాఖలో అంతులేని అవినీతి అనే చందంగా ఉంది"**



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఏ పల్లెలో చూసిన బెల్టు దుకాణాలే దర్శనమిస్తున్నాయి. భువనగిరి ఎక్సైజ్ శాఖలో పనిచేసే సిబ్బంది మాత్రం తమ సర్కిల్ పరిధిలో ఏ ఒక్క గ్రామంలో బెల్టు దుకాణాలు లేవంటూ వెనకేసుకొనిరావడంతోపాటుఆశాఖఉన్నతాధికారుల కు తప్పుడు గణాంకాలు చేరవేస్తుండడం పట్ల పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. భువనగిరి సర్కిల్ పరిధిలో గొలుసుకట్టు దోపిడి రోజురోజుకు పెరుగుతుందే తప్ప అడ్డుకట్ట వేసే నాధుడే కరువయ్యారు. ఈ సర్కిల్ పరిధిలోని అనాజీపురం నాగిరెడ్డి పల్లి గ్రామాల తో పాటు మండలంలో బెల్టు నిర్వహకులు అక్రమంగా మద్యం అమ్మకాలను జరపడంతో పాటు కల్తీ మద్యాన్ని మద్యం ప్రియులకు అంటగడుతూ రెండు చేతులా ముక్కుపిండి మందుబాబుల నుంచి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. నెలవారీ మామూళ్లకు కక్కుర్తి వద్ద ఎక్సైజ్ శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది జిల్లా ఎక్సైజ్ అధికారుల పేర్లు చెప్పి అటు బెల్ట్ షాపుల నుంచి ఇటు మద్యం షాపుల నిర్వహకుల నుంచి జబర్దస్త్ గా మామూళ్లు వసూలు చేస్తూ అందిన కాడికి దోచుకోవడంతో పాటు మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులపై కొరడా జులిపించాల్సిన ఎన్ఫోర్స్ మెంట్ విభాగం సైతం మొక్కుబడితనిఖీలతోచేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. వల్లెల్లో చూసినా కల్తీ మద్యం విక్రయాలు బాహటంగానే జరుగుతున్నా ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఏనాడు యాదాద్రి జిల్లాలో తనిఖీలుచేసి అక్రమార్కులపై కొరడాలు జులిపించిన దాఖలాలు మచ్చుకైన కనిపించడం లేదు దీంతో జిల్లాలో అటు బెల్టు నిర్వహకులు, కొంతమంది మద్యం మాఫియాతో చేతులు కలిపి సామాన్య పేద ప్రజానీకాన్ని నిట్టనిలువునా దోచుకుంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. యాదాద్రి జిల్లాలో సుమారుగా 80ఎక్సైజ్ షాపులు కొనసాగుతున్నట్లు ఆ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నా ఏ ఒక్క షాపులో కల్తీ మద్యం అమ్మకాలు జరవడం లేదంటూ కితాబు ఇవ్వడంతో పాటు రాష్ట్ర స్థాయిలోని టాస్కోర్స్ అధికారులు జిల్లాలో తనిఖీలు చేయకుండా జిల్లా పరిధిలో పనిచేసే కొంతమంది అధికారులు రాయభారాలు నడుపుతూ రాజీ మార్గాలు కుదుర్చుతున్నట్లు సమాచారం. జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతున్నా కల్తీ మద్యం అక్రమాల గుట్టు బయటకు రాకుండా నెలవారీ మామూళ్లు గుంజుతున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది తన పలుకుబడిని అధికారుల వద్ద ప్రదర్శిస్తున్నట్లు సమాచారం.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై సీపీఎం నిరసన

**- అంబానీ,ఆధానిలకు అనుకూలంగా,కష్ట జీవులకు వ్యతిరేకంగా బడ్జెట్**
**- బీజేపీ ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలి**
**-సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.4)
జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ:

కేంద్ర బీజేపీ సర్కార్ బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయంచేసిందని,ఆదానీ,అంబానీలకుఅనుకూలం గా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని మండల కార్యదర్శి ఎన్ సబిత విమర్శించారు.మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజి గూడ రాజీవ్ గృహకల్ప లో సీపీఎం అద్వర్యంలో ప్ల కార్డులు చేబూని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అనంతరం సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకుఅనుకూలంగా ఉందన్నారు.

రైతులకు,కార్మికులతోపాటు పేద ప్రజానికానికి ఈ బడ్జెట్వ్యతిరేకంగా ఉందన్నారు.

వ్యవసాయ రంగానికి,ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించారన్నారు.ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి,ప్రయివేటీకరణకు పెద్దపీట వేయాలని కేంద్రం చూస్తోందన్నారు.బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐలు తీసుకురావాలని బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం దారుణమన్నారు.ప్రభుత్వ సంస్థల నుంచిరూ.47వేలకోట్లవాటాలనుఉపసంహరించుకున్నారని,బీమా రంగాన్ని 100 శాతం ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు.

రైతులకు,ఆహార రంగాలకు ఇచ్చే సబ్సిడీలో సైతం కోత పెట్టారని,బీమారంగాన్ని ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు.తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రాన్ని గద్దెదించాలన్నారు.

తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు,ఇద్దరు కేంద్రమంత్రులున్నాతెలంగాణకుచేసిందేమీలేదని, రాష్ట్రానికిఒక్కరూపాయికూడాతేలేనిఅసమర్ధులన్నారు.ఇక్కడినుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు తక్షణమే నిధులుతెస్తారాలేకరాజీనామచేస్తారాఆలోచించుకోవాల్సినఅవసరముందన్నారు.

కార్మిక,రైతులనువిస్మరించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు.

తెలంగాణలోఉన్న వనరులను,ఖనిజ సంపదను కేంద్రానికి అప్పజెప్పాలని ఇక్కడున్న బీజేపీ ఎంపీలు చూస్తున్నారని మండిపడ్డారు.ఈ బడ్జెట్ కేవలం 40శాతం మందికి అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ బడాకార్పొరేట్ సంస్థలను కాపాడే విధంగా ఉందన్నారు.ఈ దేశ సామాన్యులను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదన్నారు.అ బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు.ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌కు పూర్తిగా నిధులను తగ్గించారన్నారు.

అంతేకాకుండామౌలికఅంశాలువిద్యా,వైద్యం,తాగునీరు,రోడ్లుతోపాటు తదితర అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలకు సంబంధించిన నిధుల కోత విధించారని మండిపడ్డారు.రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం అనే హామీలను ఇచ్చారని,ఆ విభజన హామీల గురించి ఒక్క హామీ ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు.ఆదిలాబాద్‌కు సంబంధించిన సీసీఎస్‌ఫ్యాక్టరీఏమైందన్నారు.బయ్యారంఉక్కుఫ్యాక్టరీ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీల నిర్మాణం,విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రబడ్జెట్‌లో మన వాటా మనం సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

తెలంగాణ నుంచి ఎంపికైన 8 మంది బీజేపీ ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణకు ద్రోహం చేశారని విమర్శించారు.

ఈకార్యక్రమంలోసిపిఎంమండలనాయకులుచల్లగొండఅరుణ,జి.నాగమణి,కే.అలివేల,పార్వతమ్మ,భారతమ్మ,జోష్న,మమత,మహాలక్ష్మి,సంతోష,ప్రమీల,సరళ, నవనీత,సునీత,రాణి తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలి**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో పక్కా ప్రణాళికతో జిల్లాలో నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ,జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నట్టల నివారణకు సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ, ప్రోగ్రాం ఆఫీసర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామపంచాయతీ,ఐకెపి, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు, అంగన్ వాడి,ఆశ, ఏఎన్ఎం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రిన్సిపల్స్, మండల వైద్య అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నులిపురుగు మందులను పంపిణీ చేయాలని అన్నారు, అందుకోసంముందస్తుగాప్రతివిద్యార్థిని, విద్యార్థులకు సమాచారం అందించి వారు పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు,

అందరికీ అవగాహన కల్పించడానికి అంగన్వాడి ఆశ కార్యకర్త ముఖ్యమైన పాత్ర వహించాలని అన్నారు,

నులిపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, పిల్లల ఆరోగ్యం పై వాటి ప్రభావం, ప్రయోజనం ఎంత, నులిపురుగుల నిర్మూలన, సక్రమన యొక్క వ్యాప్తిని నియంత్రించుటకు, మాత్రలు వేసే విధానం, మోతాదు, ఏ వయసు వారికి వేయాలి, అనే పద్ధతులపై పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు, మాత్రలు వేసుకున్న వారి వివరాలు, ఇంకా మాత్రలు వేసుకొని, వారి వివరాలు ఆ నమోదు చేసుకొని స్పెషల్ డ్రైవ్ ద్వారా వారికి మాత్రలు అందించాలన్నారు, ఏజెన్సీ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అన్ని కవర్ చేయాలని సూచించారు,

అందుకోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు, ప్రతి విభాగానికి ఒక నోడల్ అధికారిని నియమించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు, ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, శ్రీనివాసరావు, డాక్టర్ రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహస్వామి, మెప్మా పిడి విజయ, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత ప్రాథమిక వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఎన్నికలకు ముందు ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ ఎటు పోయింది

## -ఎండి జహంగీర్ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.04)
జనసముద్రం న్యూస్ భువనగిరి

సుందరయ్య భవనంలో ఆవాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత సాధారణ ఎన్నికలకు ముందు ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ వక్ఫ్ భూముల పరిరక్షణ మైనార్టీల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గత సాధన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అప్పటి పిసిసి అధ్యక్షులు తెలంగాణలోని ముస్లిం మైనార్టీలకు ఎంతో గొప్పగా మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించారని మైనార్టీ డిక్లరేషన్ నమ్మి ముస్లింలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని ఆయన అన్నారు.గద్దెనెక్కి సంవత్సరం గడిచినప్పటికీ మైనార్టీ డిక్లరేషన్ అమలు కలగా మిగిలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని మర్చిపోయారని అన్నారు.మైనార్టీలు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని గతంలో సచార్ కమిటీ నివేదిక కెసిఆర్ ప్రభుత్వంలో నియమించిన సుధీర్ కమిటీ నివేదికలు మైనార్టీలో స్థితిగతులు ఎంత అధ్వానంగా ఉన్నాయో ప్రభుత్వాలకు చెప్పినప్పటికీ ప్రభుత్వాలు ఈ విషయాన్ని మరుగున పరుస్తున్న అని అన్నారు మైనార్టీ డిక్లరేషన్ లో రిజర్వేషన్లు పెంచుతామని మైనార్టీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్వయం సహాయక స్కీములు ఏర్పాటు చేస్తామని బడ్జెట్లో అధిక నిధులు కేటాయిస్తామని మైనార్టీలు విద్యాపరంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు






తీసుకుంటామని షాదీ ముబారక్ మైనార్టీ కార్పొరేషన్ రుణ సహాయం ఇతర అనేక విధాలుగా మైనార్టీలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ 15 నెలలు అధికారం వెలగబెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు తీసుకుపోవడం లో మైనార్టీల అభివృద్ధిపై వారికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని ఆయన ఎద్దేవా చేశారు.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సైతం 50 లక్షల కోట్ల బడ్జెట్లో మైనార్టీలకు 3000 కేట్లు కేటాయించడం తో మైనార్టీలపై బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉన్న కసి తీర్చుకున్నారని అన్నారు.దేశంలో మైనారిటీల జనాభా ప్రకారం కేటాయింపులు చూస్తే ఈ బడ్జెట్లో పాయింట్ .006 ఉందని దేశంలో 15% ఉన్న ప్రజలు దీనవస్థలను నెట్టివేస్తే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని "దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్" అని గురజాడ సూక్తిని గుర్తుచేశారు.ఈ రౌండటబుల్ సమావేశానికి వ్యవసాయ కర్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ,ఐద్వా నాయకురాలు బట్టుపల్లి అనురాధ,సిఐటియు నాయకులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ వెంటనే మైనార్టీ డిక్లరేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో మైనార్టీల హక్కులకోసం జరిగే పోరాటాలలో కలసి ఉద్యమిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బట్టు రామచందర్,మైనార్టీ నాయకులు ఎగ్బాల్ చౌదరి,ఆవాజ్,జిల్లా నాయకులు ఎస్కే లతీఫ్,మహమ్మద్ అక్మల్,డాక్టర్ షేక్ హమీద్ పాషా,తురక కాశిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇమాం పాషా,తురక కాశీల సంఘం జిల్లా నాయకులు ఎండి యాకూబ్ అలీ,షేక్ ఖాసిం,ముక్తార్ హుస్సేన్,ఎండి జహీర్,ఎండి సలీం,గొర్రెల మేకలు పెంపక సంఘం జిల్లా నాయకులు దయ్యాల నరసింహ,ఎండి అమీర్,ప్రజా ఫ్రంట్‌నాయకులుమహేష్,యాదయ్యనరసింహ,ఆవాజ్‌పట్టణ నాయకులు మొహమ్మద్ సాజిద్,మహమ్మద్ రియాజ్,మొహమ్మద్‌సోహెల్‌తదితరులుపాల్గొన్నారు.

# చింతగూడ లోని భగత్ సింగ్ నగర్ కాలనీలో భూకబ్జా చేసి అమ్ముకుంటున్నారని జన్నారం ఆర్ఐలికి వినతిపత్రం

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం ఫిబ్రవరి 4 మంగళవారం రోజున.మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో చింతగూడ గ్రామంలోని భగత్ సింగ్ నగర్ గ్రామానికి అనుకొని ఉన్న 81 బై ఒకటి సర్వే నెంబర్ లోని గల భూమిని ప్రజల ఇళ్ల స్థలాల కొరకు 20 సంవత్సరాల క్రితమే ఆ యొక్క భూమిని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సుమారుగా 200 ఇళ్లకు పట్టాలు ఇప్పించడం జరిగింది. అందులోనుండి మిగిలిన భూమిని కొంతమంది వ్యక్తులు అమ్మ కొనడమే కాకుండా అందులో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ అని ఆ యొక్క భూమిలో రేకుల షెడ్డు నిర్మించుకొని అందులో ఆఫీస్ కాకుండా కిరాణం షాప్ పెట్టుకొని వ్యవహరిస్తున్నాడని తక్షణమే షెడ్డు కట్టుకొని ఆక్రమించుకున్న వ్యక్తులపై చేసిన రెవెన్యూ చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేస్తూ ఆ యొక్క షెడ్డును కూల్చివేయాలని ఈరోజు జన్నారం ఆర్ ఐ గంగరాజు మేడమ్ కు వినతి పత్రం ఇచ్చారు అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు మరియు ఆర్డీవో కు జన్నారం తాసిల్దార్ గారికి వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఇంకా సర్వే జరగలేదని తక్షణమే సర్వే చేసి ఆ యొక్క ప్రభుత్వ భూమిని కాపాడి పేదలకు ఇవ్వాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి టి శ్రీనివాస్ రాజన్న సుమన్ రాజన్న అబ్దుల్లా చంద్రయ్య రామన్న తయర్ పాషా మరియు భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు

# కవ్వాల్ టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయాలంటూలి జన్నారం మండల బందుకులిపిలుపునిచ్చిన అఖిలపక్ష సంఘాలు

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం
ఫిబ్రవరి 4 మంచిర్యాల జిల్లా:

జన్నారం మండలంనీ అఖిలపక్ష సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఫారెస్ట్ అధికారులు చేస్తున్న నిరంతర ఇబ్బందులకు ప్రజలు నానా ఇబ్బందుల పాలవుతున్నారు అయినప్పటికీ ప్రజలు పడే కష్టాలను చూడకుండా కవ్వాల అభయారణ్యం పేరుతో చెక్ పోస్టు పెట్టి రాత్రి వేళాల్లో రాత్రి 9 నుండి ఉదయం 6 గంటల వరకు నిబంధనలు విధించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని కవ్వాల్ టైగర్ జోన్ నిబంధనలు ఎత్తివేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫారెస్ట్ అధికారులు చూడాలని



అదేవిధంగా జన్నారం మండల ప్రజలు ఈ యొక్క బందుకు సంపూర్ణ మద్దతు తెలిపాలని అఖిలపక్ష సంఘాల నాయకులు పత్రిక ప్రకటన చేశారు

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల 4 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి

**- జీతాలు ఇవ్వకుంటే సమ్మెకు పోతాము**
**- డి.ఎం.ఈ నాగేందర్ కుమార్ గారికి హైదరాబాద్ లో పెండింగ్ జీతలపై పిర్యాదు**
**-టియుసిసి జాతీయ కమిటీ సభ్యులు, హాస్పిటల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్**

( జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4)
కరీంనగర్ ప్రతినిధి

హైదరాబాద్ లో డి.ఎం.ఈ కి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి షానిటేషన్, పేసెంట్ కార్, సెక్యూరిటీగార్డ్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని దరఖాస్తు చేయడం జరిగింది. అనంతరం టియుసిసి జాతీయ కమిటీ సభ్యులు, హాస్పిటల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ వైద్య అధికారులు, కాంట్రక్టర్ నిరక్ష్యం వల్లనే కార్మికులకు సకాలంలో జీతాలు రావడం లేదనీ విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు రావాల్సిన బిల్లు కేవలం 332 బెడ్లకు మాత్రమే బిల్లులు రావడం వల్ల కార్మికుల జీతాలు ఇవ్వలేకపోతున్నామని అధికారులు, కాంట్రాక్టర్ చెప్తున్నారు.



కానీ గత 6నెలలుగా సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యాహరిస్తున్నారని అన్నారు. సంక్రాంతి పండగకు కూడా కార్మికులు పస్తులు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి కిరాయి, కిరాణ సామాను, స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత నెల రోజులుగా ప్రభుత్వ వైద్యాధికారులతో, ఏజిల్ సంస్థ యజమాన్యంతో,ప్రభుత్వఆసుపత్రిసూపరింటెండెంట్ తో పెండింగ్ జీతాల గురించి మాట్లాడితే కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ 542 పడకల గదులకు బిల్లు రావాలి. కానీ 332 పడకలకు మాత్రమే బిల్లు వచ్చింది అని సూపరింటెండెంట్ గారు, ఏజిల్ సంస్థ యజమాన్యం చెబుతుంది. 542 పడకల గదులకు బిల్లు వస్తేనే జీతాలు చెల్లిస్తామని ఏజిల్ సంస్థ యాజమాన్యం చెప్తున్నారు. దీని విషయంలో గత ఐదు నెలల క్రితం కార్మికులందరు పెద్ద ఎత్తున సమ్మె కూడా చేయడం జరిగింది.

సమ్మె సందర్భంగా డీఎంఈ వాణి , కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో జరిగిన చర్చలలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ వచ్చినట్లుగా చెప్పడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి క్లియరెన్స్ తీసుకోలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే కార్మికుల జీతాలు ప్రతిసారి పెండింగ్ లో ఉంటున్నాయి. ప్రభుత్వ వైద్య అధికారులు, కాంట్రాక్టు యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి 542 పడకలకు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ తీసుకురావాలనిడిమాండ్ చేస్తున్నాము. కార్మికులకు ప్రతి నెల 5 తేదీ లోపు కార్మికులకు జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, నాయకులు ఎస్. రాజు., ఏ. నరేష్, ఆర్. మల్లయ్య పాల్గొన్నారు

# బీసీలకు అండగా అట్రసిటీ చట్టం రావాలి

## తీన్మార్ మల్లన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 3)

బీసీ అట్రాసిటీ యాక్ట్ బీసీ కులాల అందరికీ వర్తించే విధంగా ఉండాల్సిన అవసరం ఉంది.లేదా ఎంబీసీలకు, సంచర జాతులకైనా ప్రకటించాలి అని ప్రతిపదనలు తేయకూడదు.ఉదాహరణకు ఉమ్మడి వరంగల్ నిజామాబాదు కరీంనగర్ నల్లగొండ మెదక్ రంగారెడ్డి ఇతర కొన్ని జిల్లాల్లో పద్మశాలి గౌడు యాదవ ముదిరాజు ఇవే కాక మిగతా బీసీ కులాలను సామూహిక బహిష్కరణ అన్న పేరు మీద చేశారు. బహిష్కరణే కాదు దాడులు హత్యలు కూడా జరిగాయి. కనుక కేవలం ఎంబీసీలకు వర్తించే విధంగా నాయనా తీసుకురావాలని ప్రతిపదన చేస్తే...అటు కేంద్ర ము, ఇటు రాష్ట్రంలోని ఆదిపత్య కులాలు... గౌడ యాదవ ముదిరాజ్ మున్నూరు కాపు పద్మశాలి కులాల ప్రజలను విద్యా, ఉద్యోగాల, ముఖ్యంగా రాజకీయ లలో అన్నిట్లో ముందు వర్గాల్లో ఉంటున్న వీరిని బీసీల నుంచి వేరు చేయాలనే కుట్ర జరుగుతుంది జరిగింది. ఈ క్రమంలో కొద్దిమంది ఉమ్మడి బీసీ చైతన్య స్ఫూర్తిని వ్యతిరేకంగా వుంటున్నారు,ఎవరికైనా జరిగిన లేదా జరుతున్న అన్యాయాన్ని వారితో పాటు అందరం ఉమ్మడిగా ప్రశ్నించుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది.ఓబిసి వాదన యూపీ అండ్ బీహార్ లో యాదవ కుమ్మరి వ్యవసాయ శుద్ర అగ్రకులాలను దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిందే వాదన ఓబిసి - ఎంబిసీ.మరొక కీలకమైన ఎంబీసీ ఓబీసీ వాదనతో అంతర్భాగమైన అంశం ఒకటి ఉంది. దళిత గిరిజన అట్రాసిటీకి పాల్పడే దాంట్లో ముందు వరసలో బీసీలు సామాజిక ఆర్థిక రాజకీయ, బావజాలాల ఆధిపత్యాల దృష్టి కోణంతో పరిశీలిస్తే అక్కడక్కడ లేదా ప్రధాన సంఘటనలుగా బీసీలు పాలుపంచుకుంటున్నర. దీనిని ఆపవలసిన అవసరం ఉన్నదని మనం దళిత గిరిజన వాళ్లకు అండగా నడుస్తూనే బీసీల్ని జాగృతం చేయటం లేదా వారికి ఈ ఆలోచనను తెప్పియడం జరగాలి. ఈ క్రమంలో దళిత బూర్జువాలు- పెత్తందారులు- బ్యూరోక్రాట్స్ కలిసి దళితులపై జరుగుతున్న దాడులకు కారకులు (ప్రధాన పాత్ర కొంచం పట్టణ - నగర లలో స్థిరపడిన వారుకావచ్చు, ఆ ఆలోచించన కలిగిన వారు పరిశీలనలోకి ) బీసీలు అని చేస్తున్నారు. అక్కడక్కడ జరుగుతున్న దాంట్లో వీళ్ళ పాత్ర ఉన్నమాట వాస్తవమే అయినా బీసీలు బీసీ నాయకత్వంలో నుంచి దళితుల మీద దాడులు కుల బహిష్కరణలు చేయరాదని ప్రచారం చేస్త లేరు. ఈ క్రమంలో కాబట్టి వీళ్ళు శుద్రఅగ్రకులాలు అనే వాదనలు కూడా తీసుకువస్తున్నారు.అందుకే బీసీలకు అట్రాసిటీ చట్టం తీసుక రావాలి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు..

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ప్రణవ్

( జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 4)

హుజురాబాద్ పట్టణంలోని 2వ వార్డు గణేష్ నగర్ లో గల డబుల్ బెడ్ రూమ్ లను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరిశీలించారు.హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తైన డబుల్ బెడ్ రూమ్ లను అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు డబుల్ తోపాటు,ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు.

వందలకోట్లుఖర్చుచేసి కట్టిన ఇళ్ళు నిరుపయోగంగా మిగిల్చారని,ప్రజాధనాన్ని బీఆర్ఎస్ దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు.

ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కూడా కౌశిక్ రెడ్డి పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇళ్ల రిపేర్ల గురించి త్వరలోనే గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సమస్యను వివరించి నిధులు



తేవడానికి కృషి చేస్తానని తెలిపారు.

**కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం**

కేంద్ర ప్రభుత్వం,ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్రఅన్యాయంచేశారనీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.

కరీంనగర్ ఎంపీగా,కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లోనిధులు తేవడంలో విఫలమయ్యారని,రాష్ట్రం నుండి ఎనమిది మంది ఎంపిలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రానికి రావాల్సిన నిధులు తేలేదని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి పదేళ్లుగా సహకరించలేదని,కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి ఈ బడ్జెట్‌లో కూడా మొండి చెయ్యి చూపించారని,ప్రజల అవసరాలను తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.గతంలో 2009 లో ఎంపీగా పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికీ సాక్ష్యాలుగా ఉన్నాయని అన్నారు.మరోవైపు గతంలో హుజురాబాద్ నుండి ప్రాతినిధ్యం వహించిన ఈటెల కూడా ఉప్పల్ రైల్వే పనులకు సహకరించకపోవడం అన్యాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

దామరచర్ల మండలం.ఫిబ్రవరి 4.(జనసముద్రం న్యూస్): జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలుతీరును పరిశీలించడానికి కేంద్ర బృందం పాపులేషన్ రిసర్చ్ సెంటర్ ను టీం సభ్యులు రీసెర్చ్ అధికారి కార్తీక్,డాక్యుమెంటేషన్ అధికారి దేవరాజు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్ని సందర్శించారు,ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవలను రికార్డులను పరిశీలించి రోజు ఎంత మందికి ఓపి చూస్తున్నారని ఇన్ పేషెంట్ల సంఖ్య ఎంత అని పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలను గురించి తెలుసుకొని మండల వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మరియు సిబ్బందిని అభినందించారు,అనంతరం మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామంలో గల సబ్ సెంటర్ ను సందర్శించి అభినందించారు.




ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ గీత,సిహెచ్ఓ మోతిలాల్,శ్రీను,హెచ్ఈ సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ యామిని మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**- భారత రాష్ట్ర సమితి నాయకులకు కార్యకర్తలకు**
**- హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపు**

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి 4: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు,కార్యకర్తలుసిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈరోజు హుస్నాబాద్ మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.
.నాయకులునిత్యంప్రజల్లోనే ఉండాలన్నారు.
ఎప్పటికప్పుడుప్రజాసమస్యలనుతెలుసుకుని,ప్రజల కు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి



కార్యకర్తలు కృషి చేయాలన్నారు.నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు,అలాగే ఎన్నికల్లో ఒకరికి సర్పంచ్ గా అవకాశం వస్తే మరొకరికి ఎంపీటీసీ గా అవకాశం ఉంటుందని మరొకరికి పార్టీ పదవులలో న్యాయం జరుగుతుంది కాబట్టి అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు,రాబోయే స్థానిక ఎన్నికల్లోమళ్లీబి ఆర్ ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు,

ఈ సందర్భంగా మహ్మదపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి , బొల్లి తిరుపతి లు కూచనపల్లి గ్రామానికి చెందిన గూల్ల చంద్రమౌళి ఇతరులు వివిధ పార్టీలనుండి మాజీ ఏంమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు,ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు హుస్నాబాద్ పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలుతెలిపినహుస్నాబాద్‌మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్

# ఈటెల రాజేందర్ పై అసత్యలు నమ్మద్దు

## మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.04)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మాజీ ఎంపీపీ,మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకోసం అన్ని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పై చేస్తున్న కుతంత్ర రాజకీయ ప్రచారాలు చేస్తున్న వారికి హెచ్చరికలు జారీ,బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కుట్రలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 05, ఫిబ్రవరి,2025

## ఎల్ వో సి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు జూపల్లి

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:
అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశ నుసారం మండలం లో సీఎం రిలీఫ్ రిలీఫ్ చెక్కులును అందించడం జరిగింది.

ఈచెక్కులుఅందుకున్న కుటుంబం వారు శాసనసభ్యులు జారే ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఎమ్మెల్యే మాకు దొరకటం చాలా అదృష్టం అన్నారు ఇంతవరకు ఏ ఎమ్మెల్యే చేయని పని ఈ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేస్తున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది ఎప్పటికీ ఎమ్మెల్యే జరేకు జూపల్లి రమేష్ బాబు కు రుణపడి ఉంటామని సంతోషాన్ని వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ. జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్. పసుపులేటినరేష్.గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాలలను అణిచివేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- శాసనమండలి ఆమోదాన్ని ఉపసంహరించుకోవాలి**
**- ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని కుట్ర**
**- మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్యలి**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మాలలను అణిచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య అన్నారు ఈ మేరకు తెలంగాణ శాసనమండలిలో రిజర్వేషన్ బిల్లును ఆమోదించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు ప్రతి మాల సైనికుడు రిజర్వేషన్లు ఆమోదిస్తే తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తారని అన్నారు 2011 ప్రకారం రిజర్వేషన్లు ఏ విధంగా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణనాల్లో పూర్తి వివరాలు ఉన్నాయని 2024 ప్రకారం అమలు చేయకుండా 13 సంవత్సరాల గ్యాబ్ తో ఏ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తారని ఆందోళన చెందారు అసెంబ్లీలో కూడా బిల్లు పాస్ చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు మాలలు దళితులంతా ఐక్యంగా ఉండాలని భావనతో ఉన్నారని రిజర్వేషన్ చేయాలని భావిస్తే 2024 జనాభా లెక్కల ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు మాలల సహనాన్ని ఓపికను రేవంత్ రెడ్డి సర్కార్ పరీక్షిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాలలపై విషం చిమ్ముతున్నారని అన్నారు తక్షణమే రిజర్వేషన్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని



లేకుంటే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు దీనిపై మాలల కార్యచరణ త్వరలో సిద్ధమవుతుందని జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 4 మెదక్ జిల్లా:
చిన్న శంకరంపేట మండల వ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సర్పంచుల పోరం మాజీ మండల అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ తమకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, అరెస్టు చేయడంలోఉన్నతపనపెండింగ్‌బిల్లుఇప్పించేవిధంగాప్రభుత్వంసహకరించాలనిఅన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, బందెల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్మూలన పై అవగాహన సదస్సు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.04)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ లో,భువనగిరి మండలం బొల్లెపల్లిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పిని ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్త తీసుకున్నట్లయితే క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉండదన్నారు.9 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు ఉన్న మహిళలు క్యాన్సర్ నిర్మూలనకువ్యాక్సిన్ వేసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో మహిళలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీరామోజు సంగీత జన్మదినం సందర్భంగా వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అన్నదానం



కరీంనగర్(జనసముద్రం న్యూస్):
కరీంనగర్ రాంనగర్ కు చెందిన సామాజిక సేవకురాలు శ్రీరామోజుసంగీతజన్మదినపురస్కరించుకొనిమంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తన జన్మదినం జరుపుకున్నారు.

ఆమె మాట్లాడుతూ వృద్ధులకు అనాధలకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో సంగీత కుటుంబ సభ్యులు శ్రీరామోజు శ్రీనివాస్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోని కలిసిన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు.

జనసముద్రం న్యూస్, పినపాక,ఫిబ్రవరి 4.
పినపాక నూతన ఎంపీడీవో సునీల్ కుమార్ ని పినపాక "సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్" సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు . నూతన ఎంపీడీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు యాకన్నా, ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజశేఖర్, ట్రెజరర్ గుమాస్



వెంకటేశ్వర్లు, సభ్యులు కొంపల్లి నాగేష్, దొడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై ప్రజావాణిలో ఇద్దరు రైతుల ఫిర్యాదు

### భూమి రక్షించాలని ఒకరు-పంటను కాపాడాలని మరొకరు.

జనసముద్రం న్యూస్ : ఫిబ్రవరి 4
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
తమకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్న వారి నుండి తమ భూమిని రక్షించాలని ముత్తారం మండలం, మచ్చు పేట గ్రామానికి చెందిన ముత్తే సంపత్ కుమార్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రామగిరి మండలం బేగంపేట శివారులోని సర్వే నంబర్ 32 లో తమకు 6 ఎకరాల 28 గుంటల వ్యవసాయ భూమి ఉన్నట్టు పేర్కొన్నారు. 32 గుంటల తమ వ్యవసాయ భూమిని గొర్ల రాజయ్య, గొర్ల కొమరయ్య, ఎర్ర కనకమ్మ, కానుగంటి మొగిలి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వినతి పత్రంలో ఆరోపించారు.
దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకుని తన భూమిని రక్షించాలని కోరారు.

**ఫ్లై యాష్ ఇండస్ట్రీ వల్ల తన పంట దెబ్బతింటున్నది:**
**దంతేల పల్లె రైతు నల్లి లక్ష్మయ్య**

మంథని మండలం, గుమ్మునూరు గ్రామపంచాయతీ పరిధిలోని
దంతల పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన కొంజేర్ల ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్లై యాష్ సిమెంట్





ఇటుకలపరిశ్రమవల్లతనపంటలుదెబ్బతింటున్నాయని దంతేల పల్లె కు చెందిన నల్లి లక్ష్మయ్య సోమ వారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఇటుకల పరిశ్రమ వల్ల తమ పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుమ్మనూరు శివారు సర్వేనెంబర్ 47, 49ఆ ,41 లో తనకు 1.2 0 సాగుభూమి ఉందన్నారు. ఇష్టారీతిగా ఇటుకల పరిశ్రమ కాంపౌండ్ ఏర్పాటు చేయడం వల్ల వరద నీరు నేరుగా తన పొలంలోకి వచ్చి ప్రతి సంవత్సరం పంటను ముంచేత్తుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా కంటి తుడుపు చర్యగా మోకాపైకి వచ్చి వెళ్లారే గాని ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పరిశ్రమ నుంచి వెలువడే దుమ్ము, ధూళి వల్ల తమ పత్తి, కంది పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. శబ్ద కాలుష్యం వల్ల తాము వినికిడి శక్తి కోల్పోతున్నామని అన్నారు. మండల అధికారుల చుట్టూ తిరిగి వేసారి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని రైతులు పేర్కొన్నారు.

## సుస్థిర ఆస్తుల కల్పనా ఈజీఎస్ లోను సాధ్యం:-డిఆర్డిఓ కిషన్



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:ఫిబ్రవరి 04:
సుస్థిరఆస్తులకల్పనాఈజీఎస్‌లోను సాధ్యమౌతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎస్. కిషన్ అన్నారు.



మంగళవారం ఆయన లక్షెట్టిపేట మండలం లోని జెండావెంకటాపూర్, పోతపెల్లి గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధులచే నిర్మించినస్కూల్‌కాంపౌండ్ వాల్ ను పరిశీలించారు. జెండావెంకటాపూర్ లో నిర్మించిన కాంపౌండ్ వాల్ నిర్ణీత సమయం లో నీట్ గా నిర్మించినందుకు కాంట్రాక్టర్ పెట్టెం రవిని అభినండించి సన్మానించారు. రైతులకు పశువుల కొట్టాలు, అజోల గడ్డి పెంపకం, నాడెపు కంపోస్ట్, నీటి సంరక్షణ కు చెక్ డ్యామ్స్, కిచెన్ షెడ్స్, స్కూల్ కాంపౌండ్ వాల్స్ వంటి సుస్థిర ఆస్తులు ఉపాధిహామీ పథకం లో నిర్మిస్తున్నామని అన్నారు. అయన వెంట ఎంపీడీఓ సరోజ, ఏపిఓ వేణు గోపాల్ , ఈసి స్వామి, పంచాయతీ సెక్రటరీస్ హరికృష్ణ, రాజశేఖర్, టెక్నీకల్ అసిస్టెంట్ బూసిరాజు రాజన్న, కాంట్రాక్టర్, పెట్టెం రవి తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన చారిత్రాత్మక నిర్ణయం మాట ఇస్తే కాంగ్రెస్ మడమ తిప్పదు

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది.. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 3)
కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని, ఇచ్చిన మాట ప్రకారం కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, ఆ నివేదికను అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈరోజు సువర్ణ అక్షరాలతో లెక్కించదగ్గ రోజు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

మంగళవారం సాయంత్రం మీడియాతో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూ

అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో భాగంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే –2024 నివేదికను ఇవాళ శాసనసభలో సీఎం రేవంత్, మండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. 4 ఫిబ్రవరి, 2024 కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.

సర్వేలో 3.54 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయని, 75అంశాలప్రాతిపదికగాసర్వేజరిగిందనిరాష్ట్రవ్యాప్తం గా 1,03,889 ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సర్వే నిర్వహించడం రికార్డు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6 నవంబర్, 2024న ప్రారంభమైన సర్వే 25 డిసెంబర్, 2024 వరకు 50 రోజుల పాటు కొనసాగడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.











# బదిలీ పై వెళుతున్న ఎం ఆర్ ఓ కు ఘణ సన్మానం



జనసముద్రం న్యూస్: ఫిబ్రవరి 4
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
సామాన్య రైతు కుటుంబంలో నుంచి వచ్చి రామగిరి మండలం ప్రజల మన్ననలను పొందిన ఎం ఆర్ ఓ బి రామచందర్ బదిలలో భాగంగా సుల్తానాబాద్ కు వెళు_న్న సందర్భంగా గత సంవత్సరం నర కాలం పాటు విశిష్ట సేవలందించినందుకు, అనతి కాలంలోనే ప్రజలలో తనదైన ముద్ర వేశారని, ఉద్యోగంలో భాగమైన బదిలీల సందర్భంగా వెళ్తున్న వారు అక్కడ కూడా ప్రజల అభిమానం పొందాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని మన స్పూర్తిగా కోరుకుంటున్నామని ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామయ్యపల్లి మాజీ సర్పంచ్ బుద్దార్థి బుచ్చయ్య, కల్వచర్ల తాజా మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, కొప్పుల సునీల్ లు పాల్గొన్నారు.

# జనాభా లెక్కలపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు..



**- అస్తవ్యస్తంగా కుల గణన...**

**-బేడ బుడగ జంగం,జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి3)
హుజురాబాద్: బీసీ కుల గణన జనాభా లెక్కలపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతుందని బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. కుల గణన జనాభా లెక్కలు పొంతన లేకుండా ఉన్నాయని, ఓసిల జనాభా పెరిగినట్టు చూపుతున్న ప్రభుత్వం నేటి జనాభా ప్రకారం కాకుండా తన ఆలోచన సరళిని మార్చుకొని కేసిఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. 2014 నుంచి 2024 వరకు 10 ఏళ్లలో ఎంత జనాభా ఉందో లెక్కలు తీస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తే ఉపకులాలకు పూర్తిస్థాయిలో అన్యాయం జరిగే అవకాశాలుంటాయని ప్రభుత్వానికి విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్రకులగణన ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించాలని సిరిపాటి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కవ్వాల అభయారణ్యం పరిధిలోని అటవీ శాఖ చెక్ పోస్టుల వద్ద రాత్రి వాహనాల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్

**– వాహనాలను అడ్డుకోవద్దని పిసిసిఎఫ్ కు మంత్రి కొండా సురేఖ ఆదేశం**



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4
ఖవ్వాల అభయారణ్యం పరిధిలోని అటవీ శాఖ చెక్ పోస్టుల వద్ద రాత్రి తొమ్మిది గంటల నుంచి తెల్లవారు ఆరు గంటల వరకు వాహనాల రాకపోకలను అడ్డుకొంటున్న అటవీ అధికారుల చర్యలకు రాష్ట్ర అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ అడ్డుకట్ట వేశారు. రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలను అడ్డుకోవద్దని సంబంధిత జిల్లాల అటవీ అధికారుకారులకు సూచనలు జారిచేయాలని రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ ను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మంత్రి కొండా సురేఖను కలిసి రాత్రి వేళల్లో అటవీ చెక్ పోస్టుల వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి ఎఫ్జిపీటీ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే ప్రాతినిద్యం పై స్పందించిన మంత్రి ప్రజలకు ఆసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలకు అనుమతించాలని పిసిసిఎఫ్ కు ఆదేశించారు.

# మాజీ ఎంపీపీ రెడ్డయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి.

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4
రెండు రోజుల క్రితం మాజీ ఎంపీపీ రెడ్డయ్య ఇంటిపై జరిగిన దాడి నేపథ్యంలో మంగళవారం లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి జాండ్రపల్లెకు వెళ్లి జడ్పిటిసి రమాదేవి కుటుంబాన్ని పరామర్శించి, దాడి జరిగిన విషయంపై ఆరా తీశారు. వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి దాడి జరిగిన విషయం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి,అంబా బత్తిన రమేష్, మైనార్టీ నాయకులు చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram